# బాణసంచాలు విక్రయాలకు లైసెన్సులు తప్పనిసరిగా తీసుకోవాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్



16లో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 11, అక్టోబర్ 2022 16 పేజీలు

# రెచ్చిపోయిన.. ఇసుక మాఫియా

కవరేజ్ కోసం వెళ్లిన విలేకరిపై ట్రాక్టర్ ఎక్కించిన వైనం

నిద్రావస్థలో అటవీ శాఖలు

అనిశెట్టిపల్లి ఇసుక మాఫియాకి అంతే లేదా.?

ఇసుకాసురులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న జర్నలిస్టు సంఘాలు

ట్రెంచ్ కొట్టాలంటూ ప్రజల విజ్ఞప్తి



దాడిలో గాయపడిన విలేఖరి

కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 10 – ప్రభాతవార్త: ఎక్కడైనా.. ఎప్పుడైనా.. ఏ సీజన్‌లో అయినా.. సరే మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగే వ్యాపారం ఏదైనా ఉంది అంటే

2వ పేజీలో...





2 లో..

# అడవిబాట పట్టిన.. యంత్రాంగం

తగ్గేది లేదంటున్న గిరిజనులు

అడకత్తెరలో పోకచెక్కలా అధికారుల పరిస్థితి

18 మందిపై కేసులు నమోదుచేసినట్లు రేంజర్ వెల్లడి

తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 10 : చట్టంలోని కొన్ని లొసుగులు కొందరికి చుట్టాలుగా మారాయి. అడవులను కాపాడాల్సిన అధికారుల పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యిలా తయారు అయింది. అటవీశాఖ అధికారులకు రక్షణగా రెవెన్యూ, పోలీసు, పంచాయతీ రాజ్ అధికారులు అడవి బాట పట్టడంతో పోడు వ్యవసాయం గిరిజనులకు అందని ద్రాక్ష గా మిగలనుందా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. అటవీ అధికారులు 18 మంది గిరిజనులపై కేసులు నమోదు చేసినా భయపపడని గిరిజనులు తగ్గేది లేదని అడవిలో మామిడి మొక్కలు నాటుతున్న తీరుతో అధికారులు అవాక్కయ్యారు.




9వ పేజీలో...

# ఖమ్మంలో దుకాణాల సముదాయం కూల్చివేతకు రంగం సిద్ధం

పాత చేపల మార్కెట్ వద్ద భారీగా మోహరించిన పోలీసులు

కోర్టు ఆదేశాలతో దుకాణదారులను ఖాళీ చేయిస్తున్న పోలీసులు, మున్సిపల్ సిబ్బంది



## హరితహారం మొక్కలను పరిశీలించిన ఎంపీవో

-'వార్త' కథనానికి స్పందన



6వ పేజీలో...

# బురదలో 'డబుల్ బెడ్‌రూం' బతుకులు

దుమ్ముగూడెంలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల మధ్య బురదమయం

అంతర్గత రహదారులు లేక అవస్థలు పడుతున్న కుటుంబాలు

రాత్రిసమయంలో ఇంట్లో నుండి బయటకు రావడానికి నానా అవస్థలు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం పేదల వసతి సౌకర్యం కోసం అట్టహాసంగా నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లలోకి వెళ్ళిన లబ్ధిదారులు అక్కడ కనీసం మౌళిక వసతులు లేక నానా అవస్థలు పడుతున్నారు. అందుకు ఉదాహరణగానే దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న డబుల్‌బెడ్‌రూం నివసిస్తున్న లబ్ధిపొందిన కుటుంబాలు పడుతున్న ఇబ్బందులు



2వ పేజీలో...

# మూన్నాళ్ల ముచ్చటే..



9 లో..



చంద్రుగొండ, ప్రభాతవార్త : చంద్రుగొండలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇళ్లను ఎంపీ నామా నాగేశ్వరరావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు చేతుల మీదుగా హంగూ ఆర్భాటంగా ప్రారంభించి లబ్ధిదారులకు అందజేశారు. కాగా కనీసం ఆరు నెలలు కూడా గడవకముందే ఇళ్లన్నీ కురుస్తున్నాయి. కొన్ని కుంగిపోయి అసలు రంగుబయటపడింది. సోమవారం డబుల్‌బెడ్‌రూం లబ్ధిదారులు స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

## రెచ్చిపోయిన ఇసుక మాఫియా

**(మొదటి పేజీ తరువాయి..)**

అదిఖచ్చితంగా ఇసుక అక్రమ రవాణాయే... అయితే ఈ అక్రమ ఇసుక రవాణాదారులు అధికారుల కళ్లుగప్పి యధేచ్ఛగా ఇసుక రవాణా చేసుకుంటూ తమ జేబులు నింపుకుంటున్నారు. కొంతమంది అయితే బాహాటంగానే... అధికారుల కళ్లముందే ఇసుక రవాణా చేస్తున్నారు... అయితే ఈ దందాకు అడ్డూఅదుపు చెప్పే నాధుడే లేడు... ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతుందని ప్రజలు ఆవేదన చెందుతున్నా అధికారులు మాత్రం నిద్రావస్తలోనే ఉన్నారనే చెప్పాలి. వారికి నెలనెలా వచ్చే మామూళ్ల అందడంతో వారు కూడా మిన్నకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు... రాత్రిపగలు అనే తేడా లేకుండా 24 గంటలు ఇసుక దందా జరుగుతోంది. అయితే ఈ అక్రమ ఇసుక రవాణాను అరికట్టడానికి... అధికారులకు ఈ దందా గురించి తెలియజేయడానికి... అసలు అక్కడ ఏం జరుగుతుందో వార్త రాయడానికి కవరేజ్‌కు వెళ్లిన విలేఖరిపై ఇసుక మాఫియా దాడికి పాల్పడింది... ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి...

జిల్లా కేంద్రం సమీపంలోని లక్ష్మీదేవిపల్లి మండలంలో ఇసుక మాఫియా రెచిపోతోంది. అడ్డొస్తే ఎవరినైనా వదిలేని లేదనే రేంజ్‌లో దాడులకు దిగుతున్నారు. కవరేజ్ కోసం వెళ్లిన విలేఖరిపై ట్రాక్టర్ ఎక్కించిన సంఘటన జిల్లాలో కలకలం రేపుతోంది. ఇసుక దందా ఎలా ఉందంటే ఇసుక అక్రమ రవాణాను జరుగుతున్న సమాచారం అందుకొని వెళ్లిన రిపోర్టన్‌పై ట్రాక్టర్‌తో గుద్దేసి చంపేందుకు ప్రయత్నం చేశారు. ఈ ఘటనలో సూర్యా దినపత్రికలో పనిచేస్తున్న పాషా అనే విలేఖరికి తీవ్ర గాయాలు కాగా మెరుగైన చికిత్స కోసం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. విలేఖరిపై జరిగిన దాడిని జిల్లా ప్రజలు తీవ్రంగా ఖండించారు. వార్తా కవరేజ్ కోసం వెళ్తే దాడులకు పాల్పడతారా అంటూ ఇసుక అక్రమార్కులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**– నిద్రావస్తలో అటవీశాఖ అధికారులు..**

ఇసుక మాఫియా విర్రవీగుతుంటే అటవీ శాఖ అధికారులు ఏం చేస్తున్నారంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదెక్కడో కాదు లక్ష్మీదేవిపల్లి మండలం అనిసెట్టిపల్లి పంచాయతీలో జరుగుతోంది. అయినా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ పలువురు చెప్తున్నారు. ఇసుక ర్యాంపులు ఏర్పాటు చేస్తే ఇసుకపై వచ్చే డబ్బులు మొత్తం ప్రభుత్వ ఖజానాలో జమ అవుతుంది. అయితే అలా కాకుండా అడ్డదారిలో ఇసుకను తరలిస్తుండటంతో ఆ డబ్బులన్ని ఇసుకాసరుల జేబుల్లోకి చేరుతోంది. ఒక్కో ట్రాక్టర్‌కు సుమారు రూ.5 వేల వరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇసుక రవాణా జరుగుతున్న విషయం అధికారులకు తెలిసిందే కానీ ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇటీవల కాలంలో ఎడ్లబండ్లపై ఇసుకను అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న వారిపై పోలీసులు దాడికి పాల్పడ్డారు. ఎడ్ల బండ్లపై ఇసుకను అమ్మవద్దని అడ్డుకొని వారి వద్ద నుంచి ఓ పోలీస్ సిబ్బంది డబ్బులు వసూలు చేస్తూ వారిని అన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేశాడు. అయితే కూటికోసం.. తమ కుటుంబ పోషణ కోసం ఎడ్లబండ్లపై ఇసుకను అమ్ముకుంటూ రోజుకు రూ.800 వరకు సంపాదించుకుంటున్న వారిపై పోలీసులు తమ ప్రతాపం చూపిస్తున్నారు కానీ... ఇసుక యధేచ్ఛగా రవాణా జరుగుతున్నా, ట్రాక్టర్లకు ట్రాక్టర్లు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.. అంటే అధికారులు కూడా స్వార్ధం చూపిస్తున్నారంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు.

**– ఇసుకాసరులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న జర్నలిస్టు సంఘాలు**

వార్తా కవరేజ్‌కి వెళ్లిన విలేఖరిపై ట్రాక్టర్ ఎక్కించి హత్య చేసేందుకు ప్రయత్నించిన ఇసుక మాఫియా ఆగడాలపై జర్నలిస్టు సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ దాడిని వారు తీవ్రంగా ఖండించారు. విలేఖరులకు స్వేచ్ఛ లేదా అంటూ ప్రశ్నించారు. సదరు ఇసుక మాఫియా ఆగడాలను అరికట్టాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. అయితే గతంలో అధికారులు ట్రెంచ్ కొట్టారు. ఇసుక మాఫియా జరగకుండా చర్యలు తీసుకున్నారు. కానీ కొన్ని రోజుల నుంచి ఇసుక మాఫియా వారు ఆ ట్రెంచ్‌ను పూడ్చివేశారు. ట్రెంచ్‌ను పూడ్చివేసి యధేచ్ఛగా ఇసుక దందా కొనసాగిస్తున్నారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా ఇసుక దందా జరుగుతోందని, ట్రాక్టర్ల శబ్దాలతకు తమకు చాలా ఇబ్బందిగా ఉందని గ్రామస్తులు చెప్తున్నారు. మరలా ట్రెంచ్‌కొట్టించి ఇసుక మాఫియాను అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అడవిబాట పట్టిన అధికార యంత్రాంగం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఒక్కమాటలో చెప్పాలంటే అధికారయంత్రాంగం పరిస్తితి అడకత్తెరలో పోకచెక్కలా తయారైందని చెప్పవచ్చు. ప్రభుత్వం ఓ వైపు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో చట్టాలను కఠినంగా అమలుచేయాల్సిన పరిస్తితి ఉండటంతో వాటిని కొందరు సొమ్ము చేసుకునే పరిస్తితి ఉండగా మరోవైపు పోడు వ్యవసాయం చేసినట్లు తన బీట్ పరిదిలో రుజువైతే తమ ఉద్యోగాలు పోయే పరిస్తితి ఉందని లోలోపల మదనపడుతుండగా పోడు వ్యవసాయం చేసే గిరిజనులకు పట్టాలిస్తామని ప్రభుత్వం ఓటుబ్యాంకు రాజకీయాలతో అటు అధికారులు, ఇటు గిరిజనులకు మాటల గారడీ చేస్తూ తప్పుదోవ పట్టిస్తుందనే విమర్శ రెండు వర్గాలల్లో వ్యక్తమవుతున్నాయి. ఆదివారం తల్లాడకు 15 కిమీ దూరంలో ఉన్న అడవిలో వెంకటరాముడు తండాకు చెందిన గిరిజనులు ప్రభుత్వం ఇచ్చిన హామీతో తమ తాతలు వారసత్వంగా భూమి సాగుచేసుకున్నదానిని శుభ్రం చేసి మొక్కలు నాటుతుండగా గిరిజనుల్లోనే కొందరు విఎస్ఎస్ సభ్యులు అటవీశాఖ రేంజర్‌కు సమాచారం ఇవ్వగా సిబ్బందితో అడవిప్రాంతానికి వెళ్లి గిరిజనులను వారించినా ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్ఐ సిబ్బందితోవెళ్లి వారిని వైరా సిఐ సురేష్‌వద్దకు తీసుకెళ్లగా ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని నిబందనలకు విరుద్దంగా ఎవరు సాగుచేసినా చట్టం చూస్తూ ఊరుకోదని హెచ్చరించి అడవిజోలికి వెళ్లవద్దని హితబోద చేయడంతో గిరిజనులు చల్లబడ్డారు. తిరిగి సోమవారం దాదాపు వందమంది అడవిలో మొక్కలు నాటుతుండగా సమాచారం అందుకోవడంతో రేంజర్ అరవింద్, తాహశీల్దార్ గంటా శ్రీలత, ఎండివో రవీంద్రారెడ్డి, ఎస్ఐ పి ప్రసాద్, సిబ్బందితో పాటు దాదాపు 4 మండలాల అటవీ సిబ్బంది గిరిజనులకు చట్టంపై అవగాహన కల్పించారు. దీంతో అదికార యంత్రాంగం పెద్ద ఎత్తున రావడంతో గిరిజనులు కూడా ప్రస్తుతం పోడు వ్యవసాయానికి కొంతకాలం పాటు దూరంగా ఉంటామని హామీ ఇచ్చి మాకు న్యాయం చేయాలని లేనిచో అడవే మాకు జీవనాదారం ప్రభుత్వం కూడా వ్యవసాయానికి పట్టాలిస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో అదికార యంత్రాంగంగా మీరు మాకు పూర్తి సహకారం అందించాలని ఏంచక్కగా అధికారులకు హామీ ఇచ్చి వెనుదిరిగారు. ఏది ఏమైనా సమస్య జటిలంగా ఉండగా భవిష్యత్‌లో ఎటు దారితీయనుందో వేచి చూడాల్సి ఉంది.

**సిఐ వెంకటరాములు తండా సందర్శన**

సోమవారం సాయంత్రం వైరా సిఐ తాటిపాముల సురేష్ వెంకటరాముడు తండా వెళ్లి గిరిజనులతో సమావేశం అయ్యారు. ఈ సందర్బంగా పోడు వ్యవసాయంపై అత్యుత్సాహం ప్రదర్శించవద్దని చట్టం పరిదిలో సమస్య ఉంటే మీకు న్యాయం జరుగుతుందని మీరు అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. సిఐ వెంట రేంజర్ అరవింద్, ఎస్ఐ ప్రసాద్ పాల్గొన్నారు.

## బురదలో "డబుల్‌బెడ్‌రూం" బతుకులు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉమ్మడి దుమ్ముగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని నిరుపేద కుటుంబాలకు 25 డబుల్‌బెడ్‌రూం ఇండ్లను ప్రభుత్వం నిర్మించింది. అట్టి ఇండ్లలో నిరుపేద లబ్ధిదారులైన దుమ్ముగూడెం, ములకపాడు గ్రామాలకు చెందిన కుటుంబాలకు ఇచ్చారు. అట్టి డబుల్‌బెడ్‌రూం ఇండ్లలో గత కొన్ని నెలలుగా నివాసం ఉంటున్నారు. ఇండ్ల నిర్మాణం అయితే జరిగింది కానీ అక్కడ నివసిస్తున్న ప్రజానీకానికి మౌళిక సదుపాయాలు లేక నానా అవస్థలు పడుతున్నారు. ఇండ్ల మధ్యలో మోకాళ్ళ లోతు బురదమయంగా మారి రహదారి లేక ఇంట్లో నుంచి బయకు .. బయట నుండి ఇంటిలోకి వెళ్ళాలంటే భయబ్రాంతులకు గురవుతున్నారు. రాత్రి సమయాలలో మరీ ఇబ్బందుల పాలవుతున్నారు. అసలే ఊరి చివర డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు చేసి లబ్ధిదారులకు ఇవ్వడంతో గ్రామం చివర పిచ్చిమొక్కలు, చెత్తాచెదారంతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని అంతర్గత రహదారులు లేక వర్షాకాలంలో పిల్లా పాపలతో పడరాని పాట్లు పడుతూ నరకయాతనను అనుభవిస్తున్నట్లు లబ్ధిదారులు మొర పెట్టుకుంటున్నారు. పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లు పూరి గుడిసెలో నుండి డబుల్‌బెడ్‌రూం ఇండ్లలోకి వచ్చి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వర్షం వస్తే ఇంటిపైస్లాబ్‌లు కురుస్తూ ఇంట్లో కుటుంబసభ్యులు తడుస్తున్నామని, పూరి గుడిసెలో ఉన్నప్పుడే ప్రశాంతంగా ఉన్నామని లబ్ధిదారులు వాపోతున్నారు. డబుల్‌బెడ్‌రూం ఇండ్లు లాటరీ పద్దతిలో లబ్ధిదారులకు అందించి ప్రజాప్రతినిదులచే ఇండ్లను ప్రారంభించి అంతటితో అదికారులు చేతులు దులుపుకున్నారని, ఆ ఇండ్లలో నివసించడానికి మౌళిక వసతుల కల్పనలో అదికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇకపోతే మండలంలోని తూరుబాక గ్రామపంచాయతీలో నిర్మిస్తున్న డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు గత నాలుగు సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉన్నాయి. ఇండ్ల నిర్మాణాలు పూర్తి కాకముందే గోడలు బీటలు పారి వర్షం పడితే స్లాబ్‌లో నుండి వర్షపు నీరు గదుల్లోకి చేరుతున్నాయి. అంత నాసిరకంగా ఇండ్ల నిర్మాణాలను నిర్మిస్తున్నారని ఆ గ్రామప్రజలు ఆరోపిస్తున్నారు. దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇండ్ల చుట్టూ నీరు నిల్వ ఉండి బురదమయంగా మారి దోమల వ్యాప్తి చెందుతూ అనారోగ్యం పాలవుతున్నామని, అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనా దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం వైపు అధికారులు ఎవ్వరూ కన్నెత్తి చూడకపోవడం అక్కడ ఉన్న కుటుంబాలు స్థితిగతులు, మౌళిక వసతులు కల్పించకపోవడం పట్ల ఆయా కుటుంబాలు ఆందోళనలో ఉన్నాయి.

## గ్రూప్-I పరీక్షా కేంద్రాల ఏర్పాట్లను సమీక్షించిన కలెక్టర్



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

గ్రూప్–1 పరీక్ష రాసే అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రూప్–1 పరీక్ష కేంద్రాల ఏర్పాట్లను డీసీపీ సీతారాం, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన గ్రూప్–1 పరీక్షలకు 15కేంద్రాల్లో 3,410మంది హాజరవుతున్నందున పరీక్షల నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు పరీక్షకేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా పూర్తి వివరాలను ఫ్లెక్సీ రూపొందించి బస్టాండ్, రైల్వేస్టేషన్, ఆర్ అండ్ బి గెస్టహౌస్, నెహ్రూ చౌక్, చౌరస్తాలలో ప్రదర్శింపచేయాలన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులకు ప్యాడ్స్ ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. గర్భిణీ మహిళలు, దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలలో ప్రధానంగా సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలను సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు నిర్వహణ ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలన్నారు. ప్రతీ కళాశాలలో పరీక్షలు రాసే అభ్యర్థులు సెల్‌ఫోన్లు, వాచీలు, ఇయర్‌రింగ్స్ ఇతర వస్తువులు బ్యాగులు భద్రపరిచేందుకు సిబ్బందిని ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం డీసీపీ సీతారాంతో కలిసి కలెక్టర్ కార్యాలయంలో ఉన్న స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించి భద్రత చర్యలపై అధికారులకు సలహాలు సూచనలు ఇచ్చారు. సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలని వెంటిలేటర్స్ మూసివేయాలని బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, జడ్పీ సీఈవో వసంత, డీఆర్‌డీఏ పీడీ రాంరెడ్డి, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు మధుమోహన్, కృష్ణవేణి, డీఈవో కె.రాము, డీపీవో రంగాచారి, కలెక్టర్ కార్యాలయం ఏవో ఎకె.మన్సూరి, అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెల 16 నుండి గ్రూప్ I పరీక్షలు

**మహబూబాబాద్, ప్రభాతవార్త:**



జిల్లాలో ఈ నెల 16 నుండి గ్రూప్ 1 పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. శశాంక సోవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. పరీక్షలకు సంబంధించిన సమాచారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోలు రూం ఏర్పాటుచేయడం జరిగిందని, ఉదయం 8:00 నుండి సాయంత్రం 7:00 వరకు అందుబాటులో ఉంటుందని పూర్తి సమాచారం కోసం సెల్ నెం. 79950 74803కి అభ్యర్థులు ఫోన్ చేసి గ్రూప్ 1 పరీక్షలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకోవచ్చని, ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గౌరవ వేతనాలు చెల్లించాలి

**భూపాలపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలోని పలు ఆలయాల్లో దూప, ధీప, నైవేద్య పనులను నిర్వహిసు _న్న అర్చకులకు గత ఆరు మాసాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీతబత్యాలను చెల్లించటం లేదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అర్చక సంఘం అధ్యక్షుడు కర్నే సాంబయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలో జిల్లా వ్యాప్తంగా నడుస్తున్న పలు ఆలయాల్లో 3648 మంది అర్చకులు 15 ఏళ్లుగా పని చేస్తున్నారని అన్నారు. 2018 నుండి రూ. 4 వేల గౌరవ వేతనం, రూ. 2 వేలు దూప దీప నైవేద్యాలకు అయ్యే ఖర్చును చెల్లించటం జరుగుతున్నదని అన్నారు. కాగా అట్టి ఆలయాల్లో గత ఆరు మాసాలుగా తమ స్వంత ఖర్చులతో దూప, దీప, నైవేద్య కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందన్నారు. గత ఆరు మాసాలుగా వేతనం లేకున్నా, అదనపు ఖర్చును భరించాల్సి వస్తుందని అన్నారు.

పేదరికంలో మగ్గుతున్న అర్చకులకు పెండింగ్‌లో గల వేతానాలు, భత్యాలను విడుదల చేయాలని కర్నేసాంబయ్య కోరారు.

# అధిక వర్షాలు... పంటల్లో జాగ్రత్తలు

## రైతులు సస్యరక్షణ చర్యలను చేపట్టండి-ప్రస్తుత పరిస్థితులను అధిగమించండి

### మండల వ్యవసాయ అధికారి బి.తారాదేవి

కామేపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త: రైతులు సస్యరక్షణ చర్యలను చేపట్టి ప్రస్తుత పరిస్థితులను అధిగమించాలని కామేపల్లి మండల వ్యవసాయ అధికారి బి.తారాదేవి కోరారు.అధిక వర్షాలు... పంటల్లో తీసుకోవల్సిన జాగ్రత్తలను సోమవారం ఆమె వివరించారు.కామేపల్లి మండలం తోపాటు జిల్లాలో జూన్ నుండి అక్టోబర్ 10 వరకు సాధారణ వర్షపాతం



830.1మిల్లి మీటర్లు ఉండగా ఇప్పటి వరకు 992.7మిల్లిమీటర్లు వర్షపాతం నమోదైంది.(19.67వాతం అధికంగా) అక్టోబర్ మాసాలలో సాధారణ వర్షపాతం 38.8 మిల్లి మీటర్ ఉండగా, గత 3,4 రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వలన 72.0మిల్లి మీటర్ వర్షపాతం నమోదైంది.(85శాతం అధికంగా) ఈ నేపథ్యంలో ప్రస్తుత పంటల్లో అధిక వర్షాలకు తీసుకోవాల్సి న జాగ్రత్తలు యాజమాన్య, సస్యరక్షణ చర్యలను క్షేత్రస్థాయిలో పంటలను సందర్శించి వివరించి చైతన్య పరిచారు.

– పత్తి....: అధిక వర్షాలకు లేత పసుపు రంగుకి మారిన పత్తిలో, పోషకాలను పిచికారి రూపంలో అందించాలి.దానికి గాను పోటాషియం నైట్రేట్ (13-0-45) లేదా 19-19-19 100గ్రాములు, లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో 2,3సార్లు పిచికారి చేయాలి.అధిక వర్షాలకు కాయ కుళ్ళు తెగులు ఆశించే అవకాశమున్నందున నివారణకు గాను కాపర్ ఆక్సిక్లోరైడ్ 30 గ్రాములు స్ట్రెప్టోసైక్లెన్, ప్లాంటామైసిన్,పోషమైసిన్ 1గ్రాము, 10 లీటర్ల నీటికి కలిపి 15రోజుల వ్యవధిలో 2,3సార్లు పిచికారి చేయాలి.వర్షాల తర్వాత అద్దె పురుగు పెరిగే అవకాశమున్నందున గమనించినట్లయితే



నివారణకు గాను, సోవాల్యూరోన్ 1మిలీ లేదా ట్యూపెనురోల్ 1.25 మిల్లీ లేదా థయోడెకోర్డ్ 15గ్రాములు లేదా ఇమామెక్సిన్ బెంజోయేట్ 0.5గ్రాములు లేదా ఫ్లూబెండమైడ్ 0.3మిల్లి లేదా క్లోరాంట్రానిరి ప్రోల్ 0.3 మిల్లి లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. -మిరప..:

మిరపలో వర్షాలు వెలిసిన తర్వాత సాధ్యమైనంత తొందరగా అంతరక్రం చేయడం ద్వారా భూమిలో తేమ తగ్గి మొక్కలు సాధారణ స్థాయికి వస్తాయి.అధిక వర్షాలకు పసుపు రంగుకి మారినమొక్కలపై మొక్క వయస్సు బట్టి 5-10గ్రాములు పోటాషియం నైట్రేట్ (13-0-45) లేదా 19-19-19 లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో 2,3సార్లు పిచికారి చేయాలి.అధిక వర్షాలకు పోషకాలు అడుగు పోరల్లోకి వెళ్ళే అవకాశమున్నందున టైవీడుగా 25కిలోల యూరియా, 10కిలోల పోటాష్ ఎరువును మొక్కకు 5-7సెంమి మీటర్ దూరంలో వేసుకోవాలి. అధిక వర్షాలకు బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు ఆశించే



అవకాశమున్నందున కాపర్ ఆక్సిక్లోరైడ్ 30గ్రాములు స్ట్రెప్టోసైక్లిన్,ప్లాంటోమైసిన్, పోషమైసిన్ 15గ్రాములు 10 లీటర్ల నీటికి కలిపి 10 రోజుల వ్యవధిలో 1-2సార్లు పిచికారి చేసుకోవాలి.మిరపలో కాండం కుళ్ళు తెగులు గమనించినట్లయితే నివారణకు గాను థయోపోనెట్ మిథైల్ 1.5గ్రాములు, లీటరు నీటికి కలిపి మొక్క, కాండం తడిచేలో పిచికారిచేయాలి.అధిక వర్షాలకు వేరుకుళ్ళు తెగులు ఆశించే అవకాశమున్నందున, గమనించినట్లయితే కాపర్ ఆక్సిక్లోరైడ్ 3గ్రాములు లీటరు నీటికి కలిపి తెగులు ఆశించిన మొక్కలు, చుట్టూ ఉన్న మంచి మొక్కల మొదిళ్ళను తడవాలి.మిరపలో కోయినపోరో కోమ్మ కుళ్ళు తెగులు గమనించినట్లయితే నివారణకు గాను కాపర్ ఆక్సిక్లోరైడ్ 30గ్రాములు స్ట్రెప్టోసైక్లిన్



1గ్రాములు 10లీటర్ల నీటికి లేదా పైరోక్లోస్ట్రోబిన్ మెటిరామ్ 3గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

-వరి...: ప్రస్తుతం వాతావరణ పరిస్థితులలో అగ్గి తెగులు ఆశించే అవకాశమున్నందున గమనించినట్లయితే నివారణకు గాను, ట్రైసైక్లోజోల్, మాంకోజెబ్ 2.5గ్రాములు లేదా ఐసోప్రోథియోలెన్ 1.5మిల్లి లేదా కాసుగోమైసెన్ 2.5 మిల్లీ లీటరు నీటికి కలిపి పిచికారిచేయాలి.ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు ఆశించే అవకాశమున్నందున గమనించినట్లయితే తెగులు వ్యాప్తిని అరికట్టడానికి అగ్రిమైసిన్ 0.4గ్రాములు లేదా ప్లోలిటామైసిన్, పోషమైసిన్ 0.2గ్రాములు లీటరు నీటికి కలిపివారంరోజుల వ్యవధిలో 2-3సార్లు పిచికారి చేయాలి.పూత దశలో ఉన్న వరిలో,మానిపండు తెగులు ఆశించే అవకాశమున్నందున నివారణకు గాను ప్రొరుకోనిజోల్ 1మిల్లీ లేదా కార్బండాజెమ్ 1గ్రాము లేదా టిబుకోనిజోల్ 1 ట్రైప్లోక్సీ స్టోబిన్ 0.4గ్రామ, వెన్నులు పైకి వచ్చే దశలో ఒకసారి, వారం రోజుల తర్వాత రెండవ సారి, లీటరునీటికి కలిపి పిచికారి చేయాలి. ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరి, మిరప, పత్తి వివిధ దశల్లో ఉన్నందున గమనించుకుంటూ సరైన సస్యరక్షణ చర్యలు చేసినట్లయితే ప్రస్తుత పరిస్థితికి అధిగమించి మంచి దిగుబడులు ఆశించే అవకాశముందని ఎవో బి.తారాదేవి,ఎఇవోలు బి.మషేష్,బి.జగదీశ్వర్,వేదిత,ప్రతిభ,ఉషా,మునీ్న తదితరులు తెలిపారు.

## ఫంక్షన్ హాలు యాజమాన్యం శుభ్రత పాటించాలి

మహబూబాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని మునిస్పాలిటీ పరిధిలో ఫంక్షన్ హాలు యాజమాన్యం చెత్తా చెదారం మున్సిపల్ వాహనాల ద్వారా తరలించే విధంగా చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఫంక్షన్ హాలు యాజమానులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దుకాణా లముందు రోడ్ల పైన చెత్తా చెదారం వేయకుండా వ్యాపారస్తులు కూడా పట్టణ పరిశుభ్రతకు తమ వంతు సహకారం



అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, అధికారులు నవీన్, ప్రవీణ్, సిబ్బంది, పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పెద్దవంగర, అక్టోబర్ 10, ప్రభాతవార్త: మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద మంజూరైన నిధులతో మండలంలోని చిట్యాల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి సోమవారం శంఖుస్థాపన చేశారు. అనంతరం ఎంపీపి ఈదూరి రాజేశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలో మౌళిక వసతుల కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో పాఠ శాలల అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావుల శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు ఈదూరి ఐలయ్య, విద్యా కమిటీ చైర్మన్ పోతుగంటి శ్రీశైలం, పంచాయితీ కార్యదర్శి రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న, నరేష్, వార్డు సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**గంట్లకుంట గ్రామంలో**

మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా మండలంలోని గంట్లకుంట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి సర్పంచ్ చింతల భాస్కర్ శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ అశోక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు, పాఠశాల చైర్మన్, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### పిచ్చి కుక్క దాడిలో పలువురికి గాయాలు

టేకులపల్లి, ప్రభాతవార్త: మండలంలోని వెంకట్యాతండా గ్రామంలో రహదారిపై వెళ్తున్న పలువురు బాటసారులపై పిచ్చెకిన విధి కుక్క పలువురిపై డాడి చేసింది.ఈ దాడిలో గాయాపడిన లచ్చ, రామన్న, జాటోత్ రమేష్, చంద్రకళ, భూక్య లక్ష్మన్, సంతోష్‌లను సులానగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గ్రామస్తులు ఏకమై విధి కుక్కను చంపెశారు. గతంలో కూడా టేకులపల్లి మండల కేంద్రంలో విధి కుక్కలు బాటసారులను భయభ్రాంతులకు గురి చేసిన సంఘటనలు ఉన్నాయి. మండలంలోని పంచాయతీ పాలకులు పట్టించుకోని ఇటువంటి విధి కుక్కలను పంచాయతీలలో నిర్మూలించాలని పలువురు కోరారు.



### రోడ్డు ప్రమాదంలోన వ్యక్తికి తీవ్రగాయాలు

బోనకల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త : బోనకల్ మండలం జానకిపురం గ్రామం ఏఎన్ఆర్ పంక్షన్ హాల్ వద్ద జానకిపురం గ్రామానికి చెందిన దారేల్లి మార్తయ్య రోడ్డు దాటుతున్న క్రమంలో రెబ్బవరం గ్రామానికి చెందిన స్కూటీ వేగంగా డీకొట్టడంతో దారెల్లి మార్తయ్యకు తీవ్ర గాయాలయ్యాయి.



### సిరిపురంలో పంటలు పరిశీలించిన వ్యవసాయ అధికారులు



వైరారూరల్,అక్టోబర్10,ప్రభాతవార్త: వైరా మండలం సిరిపురం గ్రామంలో వరి, పత్తి, మిర్చి పంట పొలాలను వ్యవసాయ అధికారులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయశాఖ, కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ హేమంత్‌కుమార్, సైంటిస్ట్ రవికుమార్, వైరా మండల వ్యవసాయ అధికారి పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలకు పాదులు



కామేపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త : కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీలో సర్పంచ్ జాయ్‌లూసీ ఆధ్వర్యంలో అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలకు సోమవారం పాదులు చేసి కంపను సరి చేశారు.మొక్కలు చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలు,చెత్తను తొలగించారు.రోడ్డుకి ఇరువైపులా ఉన్న ముళ్ల పొదలను తొలగించి శుభ్రం చేశారు.స్థానికులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య సిబ్బంది,పంచాయతీ కార్యదర్శి బి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.




# వరద బాధితులకు పరిహారం అందేనా ..?

### -సీపీయం ఆధ్వర్యంలో

### తహసిల్దార్‌కు వినతిపత్రం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : ఇటీవల గోదావరి వరదల్లో వరద ముంపుకు గురైన గ్రామాల్లోని చాలా కుటుంబాలకు నష్టపరిహారం అందలేదని బాధిత కుటుంబాలకు ప్రభుత్వం రూ.10వేల నష్టపరిహారం అందేలా చర్యలు చేపట్టాలని సీపీఐ మండల సహాయ కార్యదర్శి నోముల రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండల రెవెన్యూ కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో తహసిల్దార్ చంద్రశేఖర్‌కు సోమవారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ .. మండలంలోని పర్ణశాల, సున్నంబట్టి, దుమ్ముగూడెం, ఆంధ్రకేసరి నగర్, తదితర గ్రామాలకు చెందిన వరద బాధితులకు పూర్తి స్థాయిలో పరిహారం అందలేదని, పరిహారం కోసం చాలా కుటుంబాలు ఎదురుచూస్తున్నాయని, సర్వం కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు వరదలు వచ్చి మూడు నెలలు కావస్తున్నా ఇంతవరకు ప్రభుత్వ సహాయం అందలేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు తాడిపూడి రమేష్, రాయల కుమారి, కే.శ్రీను, గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాటం చేసిన నాయకుడు నారాయణ

### -టిఎస్‌యుటిఎఫ్ నివాళి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఉపాధ్యాయుల హక్కుల కొరకు అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు నాగటి నారాయణ అని టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర నాయకుడు ఏ.వీ. మండల నాయకులు బి.స్వర్ణజ్యోతి, ఎం.రూపావిజయ్‌లు అన్నారు. మండల పరిధిలోని చిన్నబండిరేవు పాఠశాల వద్ద నారాయణకు రెండు నిమిషాల నివాళులు అర్పించి ఉపాధ్యాయులు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రభుత్వ విద్యారంగం పరిరక్షణ కోసం పరితపించి 13 రోజుల సమ్మెతో అప్రంటీస్ విధానం రద్దు, టీపీఎస్‌పై పోరాటం, పిఆర్‌సీ సాధన, తదితర అంశాలపై ఉపాధ్యాయుల పక్షాన నిలిచి పోరాడిన నాయకుడు నారాయణ అని కొనియాడారు. ఈ సందర్భంగా నారాయణ కుటుంబాన్ని సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మున్నాలాల్, కే.రాణి, ఏ.నాగలక్ష్మి, పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం నిర్బంధం

### -విఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఆర్‌ఏల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని గత 78 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం నుండి స్పందన లేకపోవడంతో రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు దుమ్ముగూడెం విఆర్‌ఏల సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయాన్ని నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం ముఖద్వారం వద్ద ప్లకార్డులు పట్టుకుని విఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఏ మండల అధ్యక్షులు కే.గణేష్, ఉపాధ్యక్షులు జీ.రాజేష్, కోశాధికారి పీ.నవీన్, కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరావు, చిరంజీవి, వెంకటలక్ష్మీ, షాలిని, లక్ష్మీ, ముత్యం, ఈశ్వర్, సీతారాముడు, మహేష్, వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండలం భాస్కర్ నగర్ గిరిజన తండా వాసులు, గిరిజనులకు పోడుభూమి పట్టాలు ఇస్తాం అని హామీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకి భాస్కర్ నగర్ బంజారా నివాసుల ఆధ్వర్యంలో సోమవారం పాల అభిషేకం చేశారు. ముఖ్య అతిధిగా బూర్గంపహాడ్ మండల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు గోపిరెడ్డి రమణా రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ శ్రీను నాయక్, భాస్కర్ నగర్ బంజారా నివాసులు పాల్గొన్నారు.

## మొహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర పుస్తకాల పంపిణీ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మొహమ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకొని మిలాద్ ఉన్ నబీ సందర్భంగా జమాతే ఇస్లామి హింద్ సారపాక ఆధ్వర్యంలో తలపెట్టిన మొహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రకు రాష్ట్రవ్యాప్త పరిచయ కార్యక్రమంలో భాగంగా మహమ్మద్ జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాలను బూర్గంపహాడ్ మండలంలోని వివిధ రాజకీయ ప్రముఖులకు, బూర్గంపహాడ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంతోష్ బహుకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సంతోష్ మాట్లాడుతూ.. మహనీయులు మహమ్మద్ జీవితం సమస్త మానవ సమాజానికి ఆదర్శ ప్రాయమని, ప్రతి ఒక్కరూ ప్రవక్త జీవిత చరిత్ర చదివి స్ఫూర్తి పొందవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామీ హింద్ సారపాక యూనిట్ అధ్యక్షులు జహీర్ భాషా, సభ్యులు ఇషాక్, సైదుద్దీన్, ఇబ్రహీం, సలీం, బూర్గంపహాడ్ పట్టణ బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు సోహైల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## బీసీ డిగ్రీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 10 - ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన బీసీ డిగ్రీ గురుకులాల్లో 2022-23 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు బీసీ గురుకులాల జిల్లా కన్వీనర్ కృష్ణవేణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉండగా అయితే ఈ నెల 14వ తేదీ వరకు గడువు తేదీని పొడిగించారని, విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## దివ్యాంగులకు సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 10 - ప్రభాతవార్త: జిల్లాలోని దివ్యాంగులకు ఎలక్ట్రానిక్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సంస్థ సహకారంతో సహాయ ఉపకరణాలు, పరికరాలు అవసరమైన వారి కోసం ఎంపిక శిబిరాలు ఈ నెల 12వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిణి వరలక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు. 12వ తేదీన మణుగూరు ఎంపీడీవో కార్యాలయంలో, 13వ తేదీన ఇల్లెందు మార్కెట్ యార్డులో, 14వ తేదీన జిల్లా సంక్షేమశాఖ కార్యాలయం కొత్తగూడెంలో క్యాంపులు ఉంటాయని అన్నారు., దివ్యాంగులకు చేతి కర్రలు, చంకకర్రలు, వీల్ చైర్లు, వినికిడి యంత్రాలు, మూడు చక్రాల ట్రైసైకిళ్లు, రోలేటర్స్, ఎంఎస్ ఐడీ కిట్స్, యంఆర్ కిట్స్, స్మార్ట్ కేన్, ఎల్బో క్రచ్చెస్, కుష్టువ్యాధి గ్రస్తులకు లెప్రసీ కిట్స్, కృత్రిమ అవయవాల కోసం శిబిరం నిర్వహిస్తున్నామని, మరింత సమాచారం కోసం 6301981960 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## కోడిపందాల స్థావరంపై దాడి

### -10 ద్విచక్రవాహనాలు, 2 కోళ్ళు స్వాధీనం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : మండల పరిధిలోని చిన్నబండిరేవు గ్రామసమీపంలో ఉన్న తాలిపేరు కాలువ అటవీప్రాంతంలో కోడి పందాలు నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు దుమ్ముగూడెం ఎస్సై కేశవ్ తన సిబ్బందితో సోమవారం దాడి చేశారు. పోలీసులను చూసి కోడి పందాలు ఆడుతున్న వ్యక్తులు పారిపోగా ఆ సంఘటన స్థలంలో ఉన్న 10 ద్విచక్రవాహనాలు, 2 పందెం కోళ్ళను స్వాధీన పరుచుకుని దుమ్ముగూడెం పోలీసుస్టేషన్‌కు తరలించారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కేశవ్ తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : మండల పరిధిలోని రేగుబల్లి గ్రామం నుండి లక్ష్మీనగరం గ్రామానికి అక్రమంగా ఒక ఆటోపై తరలిస్తున్న రేషన్‌బియ్యాన్ని దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్, రెవెన్యూ సిబ్బంది సోమవారం దాడి చేసి పట్టుకు న్నారు. టిఎస్28టీఏ3172 అనే నెంబర్ గల ఆటోలో సుమారు 7.5 క్వింటాల రేషన్‌బియ్యాన్ని తరలిస్తున్నారనే సమాచారంతో దాడి చేసి బియ్యా న్ని, ఆటోను అదుపులోకి తీసుకుని దుమ్ముగూడెం పోలీసుస్టేషన్‌కు తరలించారు.

## మునుగోడులో సత్తుపల్లి టీఆర్ఎస్ నేతల ప్రచారం

సత్తుపల్లి,అక్టోబర్ 10, ప్రభాతవార్త: మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికలలో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పూసికుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన టీఆర్ఎస్ నేతలు సోమవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలోని చౌటుప్పల్ మండలాన్ని సీఎం కేసీఆర్ సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు ఎన్నికల ఇంచార్జిగా బాధ్యతలు అప్పగించారు. దీనిలో భాగంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదేశాల మేరకు చౌటుప్పల్ మండలంలోని పెద్ద కొండూరు, మసీదుగూడెం, శేరెల్ల గ్రామాలలో లంకా సాగర్ సర్పంచ్ మందడపు అశోక్ కుమార్, సత్తుపల్లి టౌన్ అధ్యక్షులు ఎస్‌కె.రఫీ, కెఎం బంజర్ గ్రామ కమిటీ అధ్యక్షులు తన్నీరు కృష్ణయ్య, ఆ పార్టీ నాయకులు వంతంగి సాంబ, దొడ్డా వెంకట కృష్ణారెడ్డి, గాయం రాంబాబు, శ్రీనివాస్ యాదవ్‌లు మసీదు గూడెం గ్రామ సర్పంచ్ భూపాలరెడ్డి మరియు పార్టీ గ్రామశాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు అందజేస్తున్న పలు సంక్షేమ పథకాలను పై గ్రామాలలో వివరిస్తూ టీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారం చేస్తున్నారు.



# మధిర కోర్టు నూతన భవన నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి

## నిరవధిక విధుల బహిష్కరణకు సిద్ధమైన న్యాయవాదులు



మధిర, అక్టోబర్ 10, ప్రభాతవార్త :

సుదీర్ఘకాలంగా హామీలకే పరిమితమైన మధిర కోర్టు నూతన భవననిర్మాణాన్ని తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ న్యాయవాదులు నిరవధిక విధుల బహిష్కరణకు తీర్మానంచేశారు. సోమవారం కోర్టుకు హాజరైన న్యాయవాదులు అద్యక్షుడు బోజడ్ల పుల్లారావు అద్యక్షతన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ.... .ఎన్నో ఏళ్ళుగా మధిర కోర్టు నూతన భవన నిర్మాణానినన సపోర్ట్ ఏరానపట్లు చేయాలని కోరుతూ ఉద్యమాలు నిరసన కార్యక్రమాలు ప్రభుత్వ ప్రజా ప్రతినిధులకు న్యాయ శాఖ విభాగానికి విన్నపాలు చేసూనత వస్తున్నామని, అయినప్పటికి సమస్యలను పరిష్కరించడంలో హామీలు తప్ప జరిగింది శూన్యమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఏడాది కాలం క్రితం కోర్టు పాత భవనాన్ని మరమనమత్తులు చేయడంతో పాటు చేపట్టేందుకు గాను నిధుల మంజూరు అయ్యాయని, ఆర్బాటాలు చేసిన యంత్రాంగం తాత్కాలికంగా కోర్టును పట్టణంలోని పసి సంవర్ధక శాఖ కార్యాలయంలోకి మార్చడం జరిగిందని, ఇక్కడ పరిస్థితులు కోర్టు నిర్వహణకు అనుకూలంగా లేవని కక్షిదారులు న్యాయవాదులు కోర్టు సమయాలలో తీవ్ర అసౌకర్యాలకు గురి కావాల్సి వస్తుందని,అలాగే పశుసంవర్ధక శాఖ విధులు నిర్వహించుకోవడం వలన కోర్టు కార్యకలాపాలకు అంతరాయాలు ఏర్పడుతున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాలపై జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజా ప్రతినిధులకు జ్యూడిషియరీ అధికారులకు విన్నవించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కోర్టులో విధులు నిర్వహించలేమని అన్నారు. ఈ మేరకు సోమవారం నుంచి సమస్యకు పరిష్కారం లభించే వరకు నిరవధికంగా విధుల బహిష్కరణ కార్యక్రమానినన కొనసాగిస్తామని, వివిధ దశల్లో తమ నిరసనలు వ్యక్తం చేస్తామని న్యాయవాదులు పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నూతన కోర్టు నిర్మాణ పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అద్యక్షులు బోజడ్ల పుల్లారావు, న్యాయవాదులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, నంబూరి జనార్దన్‌రావు, దిరిశాల జగన్‌మోహన్‌రావు, వాసంశెట్టి కోటేశ్వరావు, సుంకు మోహన్‌దాస్, బైరవ భట్ల శ్రీనివాస్, నెల్లూరు రవి, కావూరి రమేష్, చింతల గోపాల్, జింకల రమేష్, వెంకట్రావు, గంధం శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.

....

# రావినూతలలో ఎంపీ నామ పర్యటన





బోనకల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :

టీఆర్ఎస్ (బీఆర్ఎస్) లోక్‌సభాపక్ష నేత ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం ఉదయం బోనకల్ మండలం, రావినూతల గ్రామంలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా గ్రామంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి పలు కుటుంబాలను ఆయన పరామర్శించారు. ముందుగా సీపీఎం జిల్లా నాయకులు యనమదల విక్రమ్ తండ్రి జోషి ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలానే వట్టికొండ రాధాకృష్ణమూర్తి కుటుంబ సభ్యులను,.చేబ్రోలు రామారావు,సీతమ్మ కుటుంబ సభ్యులను వారి ఇండ్లకు వెళ్ళి పరామర్శించారు. ఈ సందర్భంగా చిత్రపటాలకు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమాల్లో రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, టీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు చేబ్రోలు మల్లిఖార్జునరావు, గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, అంబటి సుధాకర్, సూర్యదేవర సుధాకర్, చావా హన్మంతరావు, టెలికాం అడ్వైజర్ కమిటీ సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, పార్టీ సోషల్ మీడియా మధిర నియోజకవర్గ ఇన్‌చార్జీ తాళ్లూరి హరిష్‌బాబు, భాగం నాగేశ్వరరావు, ఉద్దండు,సురేష్, నరేష్, కొండలు, గ్రామ శాఖ అద్యక్షుడు బంధం తిరుపతి, ప్రేమనందం, బానోత్ కృష్ణ, మంగయ్య, రావూరి వెంకటేశ్వరరావు, సీపీఎం జిల్లా నాయకులు వై విక్రమ్, దొండపాటి నాగేశ్వరరావు, జబ్బార్, గుగులోత్ పంతులు,గుగులోత్ నరేష్, నామ సేవా సమితి సభ్యులు చీకటి రాంబాబు, రేగళ్ళ కృష్ణప్రసాద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామాల్లో బెల్టు షాపులను రద్దు చేయాలి




బోనకల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :

బోనకల్, మధిర,ఎర్రుపాలెం ఆంధ్ర సరిహద్దు మండలాలలో విచ్చలవిడిగా నడుపుతు న్న బెల్టు షాపులను రద్దుచేయాలనికోరుతూ గ్రామాలలో జరిగే ప్రచార కార్యక్రమాలను జయప్రదం చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా నాయకులు ఎం గిరి విజ్ఞప్తి చేశారు. చిన్న,పెద్ద నరగామాలలో 10 నుంచి 20 వరకు మద్యం షాపులు నడుస్తు న్నాయి. ప్రతి గ్రామం నుండి రూ. 10వేలు నుంచి రూ. 50వేలవరకు అమ్మకాలు సాగుతున్నాయి. ఈ దందా ఏ స్థాయిలో ఉందో ఇట్లే అర్ధమౌతుంది. పెద్ద ఎత్తున బెల్టు షాపులు నడపడం వల్ల ప్రజలు మద్యానికి బానిసలు అవుతున్నారు. ఆర్థికంగా, సామాజికంగా, శారీరకంగా అనారోగ్యం పాలౌతున్నారనిఆయన అన్నారు. గతంలో ఉన్న ఫ్యాకెట్ సారా కంటే నేడు మరింత దారుణంగా మద్యం అమ్మకాలు సాగిస్తున్నారు. ఒక బాటిల్‌పై రూ. 30లు నుంచి రూ. 50ల వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. ఈ దందా అధికారులకు తెలిసిన ప్పటికి చూసి చూడనట్లుగా వ్యవహరించడం వల్ల ఈ దందా ఏస్థాయిలో ఉందో కనీసస్థాయిలో కూడా నియంత్రణ చేసే పరిస్థితి లేకుండాపో యింది. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు ఈ బెల్టు షాపులు అందుబాటులో ఉండటం వల్ల అలవాటు పడిపోతున్నారు. అంతంత మాత్రం వచ్చే కూలి డబ్బులు చాలక అప్పుల పాలౌతు న్నారు. తక్షణమే ఎక్సైజ్ శాఖ వారు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పోడు భూముల సాగుదారులకు హక్కు పత్రాలు ఇవ్వాలి



కామేపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం పోడు భూముల సాగుదారులకు సత్వరమే హక్కు పత్రాలను ఇవ్వాలని రైతు సంఘం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు. ముచ్చర్ల,జాస్తిపల్లి ,కెప్టెన్‌బంజర గ్రామాలలో సోమవారం నిర్వహించిన పోడు భూముల సర్వేలో కృష్ణ ప్రసంగించారు. 70 సంవత్సరాల నుండి పోడు భూములు సాగు చేస్తున్న పేద రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని అన్నారు.ఎఫ్ఆర్సీ కమిటీల ద్వారానే సర్వే నిర్వహించి సాగులో ఉన్న ప్రతి రైతుకి హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేని యెడల ఆందోళనలను నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ సర్వేలో దేవెండ్ల కొండ,రామకృష్ణ, వెంకన్న,దేవెండ్ల వీరభద్రం,రాయల వెంకన్న, రాయల వెంకట్రావ్, సీతారాములు, ఆనందరావు, పాపయ్య,తురక వెంకమ్మ,బత్తుల మంగతాయి తదితరులు పాల్గొన్నారు.




## తహశీల్దార్ కార్యాలయాన్ని నిర్బంధించిన వీఆర్ఏలు



మధిర, అక్టోబర్ 10, ప్రభాతవార్త :

తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోరుతూ వీఆర్ఏలు సోమవారం తహశీల్దార్ కార్యాలయం దిగ్బందనం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత 78రోజులుగా చేస్తున్న నిరాహార దీక్షలకు ఎటువంటిస్పందన లేకపోవడం ప్రభుత్వం తమ పట్ల వ్యవహరిసునతన్న నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమని వీఆర్ఏలు ఆవేదన వ్యక్తం చేశారు. దిగ్బందన కార్యక్రమంలో భాగంగా తహశీల్దార్ కార్యాలయ ద్వారానికి ఎదురుగా కూర్చుని అధికారులను వెళ్ళనివ్వకుండా వీఆర్ఏలు తమ నిరసన వ్యక్తం చేశారు.

## కలకోట పాఠశాలకు కంప్యూటర్ల వితరణ

బోనకల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :



మండలంలోని కలకోట ఉన్నత పాఠశాలలో సోమవారం తోకచిచ్చు చెన్నంరాజు జ్ఞాపకార్థం వారి కుమారులు మురళీదర్ రాజు, సత్యనారాయణరాజులు రూ. 4లోలు విలువ చేసే కంప్యూటర్లు,పర్నిచర్‌ను తల్లి సత్యసావిత్రి,ఎంఈవో ఎం ఇందిరాజ్యోతిల చేతుల మీదుగా అందజేశారు. ఉన్నత పాఠశాలలో విద్యార్ధులకు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో అందించేందుకు గాను గ్రామానికి చెందిన పీసీసీ సభ్యుడు పైడిపల్లి కిషోర్ ఎన్ఆర్ఐలను ఆశ్రయించాడు. స్పందించినవారు విద్యార్ధుల కోసం కంప్యూటర్లు పర్నిచర్‌తో పాటు ఎలక్ట్రికల్ పనులను కూడా పూర్తి చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతల సహకారం ఎంతగానో అవసరమన్నారు. విద్యార్ధులు దాతలు ఇస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సునీత, ఎస్ఎంసీ చైర్మన్ రత్నాకర్, ఉపాధ్యాయులు జ్ఞానేశ్వరచారి తదితరులు పాల్గొన్నారు.

## శక్తి కేంద్రాల ప్రముఖుల సమావేశం



బోనకల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :

బోనకల్ మండలం శక్తి కేంద్రాల ప్రముఖుల సమావేశంలో బీజేపీ ఖమ్మం జిల్లా అద్యక్షులు గల్లా సత్యనారాయణ భారతీయ జనతా పార్టీ శక్తి కేంద్రాల ప్రముఖ సమావేశం రావినూతల గ్రామంలో మండల అద్యక్షులు వీరపనేని అప్పారావు అద్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఖమ్మం జిల్లా అద్యక్షులు గల్లా సత్యనారాయణ పాల్గొనిమాట్లాడుతూ.... బూతు కమిటీల బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని 2024 భారతీయ జనతా పార్టీ కాషాయ జెండాను ఖమ్మం జిల్లాలో ఎగురవేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

## ఆళ్ళపాడు అంగన్వాడీ I కేంద్రంలో కరెంట్ ఏర్పాటు

బోనకల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :

ఆళ్ళపాడు గ్రామంలో అంగన్వాడీ కేంద్రం 1లో కరెంటు గత 10 సంవత్సరాలుగా కరెంట్ లేకపోవడంతో పిల్లల ఇబ్బందులను చూసి తల్లిదండ్రుల కోరికమేరకు కరెంట్‌ను సర్పంచ్ మర్రి తిరుపతిరావు ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు, అంగన్వాడీ టీచరు గౌరమ్మ, మొండితోక లక్ష్మణ్, దాసారి లక్షాద్రి పాల్గొన్నారు.




## నేత్రదానం..మహదానం...

### -నేత్రదానం చేసిన నాగపూరి చంద్రమ్మ

*రేగొండ, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



అందరూ అన్ని దానలను చేస్తారూ కానీ..నేత్రదానం చేసిన వారు పునర్జన్మ ఎత్తుతారు. కండ్లు లేని అందులకు చూపునిచ్చి రంగుల లోకాన్ని చూస్తారు. దేవుడు మనిషికి ఇచ్చిన గొప్ప అవకాశం నేత్రదానం ఒక్కటే. అందులో భాగంగానే రేగొండ మండలం రూపిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నాగపూరి చంద్రమ్మ సోమవారం అకాల మరణం చెందారు. మృతి చెందిన చంద్రమ్మ నేత్రాలు అందులకు ఉపయోగపడాలనే ఆలోచనతో గ్రామానికి చెందిన పల్నాటి రమేష్ అనే వ్యక్తి చంద్రమ్మ కుటుంబ సభ్యులను రెండు గంటల సమయం కేటాయించి నేత్రదానం చేసే విధంగా ఒప్పించారు. వెంటనే ముచ్చర్ల గ్రామానికి చెందిన మండల రవీందర్ అనే వ్యక్తికి ఫోన్ చేసి సమాచారం అందించారు. రవీందర్ తన సొంత వాహనంలో కంటి డాక్టర్‌ను తీసుకువచ్చి నేత్రాలను సేకరించారు. మృతి చెందిన చంద్రమ్మ కండ్లు దానం చేయడంతో వారి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అభినందనలు తెలియజేశారు.

## తహశీల్దార్ సిబ్బందిని దిగ్బంధించిన విఆర్‌ఏలు

*మహాముత్తారం, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



విఆర్‌ఏల జాక్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం మహాముత్తారం మండల విఆర్‌ఏలు 78వ రోజులో భాగంగా మహాముత్తారం తహశీల్దార్ ఎస్.సమ్మయ్య, సిబ్బందిని విఆర్‌ఏలు కార్యాలయానికి వెళ్లకుండా విఆర్‌ఏలు దిగ్బంధించారు. ఈసందర్భంగా విఆర్‌ఏలు మాట్లాడుతూ..78రోజులుగా నిరవధిక ధీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా విఆర్‌ఏలంతా చేపడుతున్నా కానీ ప్రభుత్వ పరంగా స్పందన లేదన్నారు. సిఎం ఇచ్చిన హామీలను నెరవేర్చేంత వరకు ధీక్షలను విరమించేది లేదని విఆర్‌ఏలు స్పష్టం చేశారు. ఈనిరసన కార్యక్రమంలో విఆర్‌ఏల మండల అధ్యక్షుడు కరుణాకర్, రవీందర్, వెంకటేష్, నాగరాజు, సుప్రియ, వెంకటి, రామయ్య, పోచయ్య, మల్లేష్, రాజశేఖర్, పవన్, రాజు, రాజేందర్, రాజారామ్ తదితరులు ఉన్నారు.

## యువకుని అంతిమ యాత్రకు హాజరైన శ్రీనుబాబు

*మల్హార్‌రావు, అక్టోబర్ 10, ప్రభాతవార్త*

మండలంలోని వల్లెంకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం పోచయ్య కుమారుడు గడ్డం శ్యామ్ తీవ్ర అనారోగ్యంతో సోమవారం మృతి చెందగా విషయం తెలుసుకున్న మంథని ఎమ్మెల్యే, ఏఐసిసి కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబు వల్లెంకుంటకు చేరుకొని శ్యామ్ పార్థివ దేహానికి నివాళులర్పించి అంతిమయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్యామ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. శ్రీనుబాబుతో పాటు వల్లెంకుటం సర్పంచ్ శనిగరం రమేష్, మాజీ జెడ్పీటీసీ కొండ రాజమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# హరితహారం మొక్కలను పరిశీలించిన ఎంపీవో

### -'వార్త' కథనానికి స్పందన

*ములకలపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:*









తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం లక్ష్యం మండలంలో అబాసుపాలైందని సోమవారం 'వార్త' దినపత్రికలో ప్రచురితమైన 'హరిత లక్ష్యం అభాసుపాలు' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనికి ఎంపీవో లక్ష్మయ్య స్పందించారు. కొత్త గంగారం అటవీప్రాంతంలో కుప్పలు తెప్పలుగా నాటకుండా పడేసిన హరితహారం మొక్కలను ఆయన పరిశీలించి సంబంధిత విషయాన్ని ఎంపీడీవో నాగేశ్వరరావుకు వివరించారు. సంబంధిత వేలాది మొక్కలు హరితహారం కార్యక్రమంలో నాటకుండా పడేసిన విషయంపై ఆయన సంబంధిత పంచాయతీ ప్రజాప్రతినిధులపై తీవ్రంగా అసహనం వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకోనున్నట్లు కూడా తెలిసింది. ఇదిలా ఉండగా పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎంపీవోను నాటకుండా వదిలేసిన మొక్కల విషయంపై ప్రశ్నించగా అక్కడ పడేసిన మొక్కలు మావి కావు అని చెబుతూ జగన్నాథపురం, పాతగంగారంలోని నర్సరీలను పరిశీలించి ఈ విషయాన్ని ఎంపీడీవో నాగేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లగా ఇదే విషయమై ఎంపీడీవోను 'ప్రభాతవార్త' వివరణ కోరగా హరితహారం మొక్కలు నాటకుండా పడవేసినట్లు మా దృష్టికి వచ్చిన విషయం వాస్తవమేనని, పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి సంబంధిత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని వివరణ ఇచ్చారు.

# హామీలు నెరవేర్చే వరకు పోరాటం ఆగదు

### -విఆర్‌ఏల జిల్లా జాక్ కన్వీనర్ ఏనుగు రాజబాబు

### -తహశీల్దార్ కార్యాలయం దిగ్బంధం

*మల్హార్‌రావు, అక్టోబర్ 10, ప్రభాతవార్త*




విఆర్‌ఏలకు ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు నిరవధిక ధీక్షలు, పోరాటం ఆగదని విఆర్‌ఏల జిల్లా జాక్ కన్వీనర్ ఏనుగు రాజబాబు అన్నారు. విఆర్‌ఏల రాష్ట్ర జాక్ ఇచ్చిన పిలుపు మేరకు 78వ రోజు ధీక్షలో భాగంగా సోమవారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని మండల విఆర్‌ఏల జాక్ ఆధ్వర్యంలో దిగ్బంధం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..78రోజుల నుంచి జీతాలు లేక కడుపు మాడ్చుకుంటూ సమ్మె చేస్తున్నా కెసిఆర్‌కు విఆర్‌ఏలపై కనికరం లేకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం మొండి వైఖరి వీడి పే స్కేల్, వారసత్వపు ఉద్యోగాలు, పదోన్నతుల జీఓను విడుదల చేసి విఆర్‌ఏలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకుంటే విఆర్‌ఏల జాక్ పిలుపుతో రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ ముట్టడి, ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల జెఏసి కో-ఛైర్మన్ నారా రామచంద్రం, సెక్రటరీ నార మధూకర్, విఆర్‌ఏలు స్వర్ణలత, మహేష్, కుమార్, రవి, లక్ష్మీ, నరేష్, మహర్షి, వీరస్వామి, అంకమ్మ, రాజేష్, సారమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బిసిఐ నియమాలకు అనుగుణంగా పద్ధతులు అవలంభించాలి

### -అసిస్టెంట్ ప్రాజెక్టు పియు మేనేజర్ అక్కల రమేష్

*రేగొండ, అక్టోబర్ 10, ప్రభాతవార్త*

అంతర్జాతీయ స్థాయిలో రైతులకు గుర్తింపు పొందాలంటే రైతులందరూ తప్పకుండా బీసీఐ(మంచి పత్తి విధానాలను) నియమాకాలకు అనుగుణంగా పద్ధతులు అమలు చేయాలని అసిస్టెంట్ ప్రాజెక్టు యూనిట్ మేనేజర్ అక్కల రమేష్ అన్నారు. లింగాల గ్రామంలో గ్రామ కార్యకర్త ఎండి చాంద్ పాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై మాట్లాడారు. మారి స్వచ్ఛంధ సేవా సంస్థ, ప్రజ్వల్ రైతు ఉత్పత్తుల సంఘం సంయుక్తంగా నిర్వహిస్తున్నటువంటి బిసిఐ(బెటర్ కాటన్ ఇనిషియేటివ్) ప్రాజెక్టు ద్వారా అమలు చేస్తున్న రైతులందరూ పత్తి రైతులకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలంటే బీసీఐ నియమ నిబంధనలకు అనుగుణంగా రైతులు పద్ధతులను అమలు చేయడం వల్ల అంతర్జాతీయ స్థాయిలో రైతులకు గుర్తింపు పొందడం జరుగుతుందని అన్నారు. ఈవిధంగా చేయడం వల్ల నేరుగా పత్తి మార్కెటింగ్ గ్రామాలలో రైతుల వద్ద వచ్చి పత్తిని కొనుగోలు చేస్తారని వివరించారు. కావున రైతులందరూ తప్పకుండా బీసీఐ నియమాలకు, నిబందనలకు అనుకూలంగా పద్ధతులు అవలంభించాలని సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మామిడిశెట్టి విజయ-మహేందర్, గ్రామ కార్యకర్త కప్పల సంధ్యారాణి, ఉపసర్పంచ్ కోసరి నరేందర్, రైతులు సామ శంకర్, సంతోష్, ఆకుల భద్రయ్య, రాజు, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ టెంపుల్ ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

***కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:***

జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో ఈ ఏడాది మే 9వ తేదీ నుంచి ఈ నెల 10వ తేదీ వరకు ఐదు నెలలకు భక్తులు సమర్పించిన కానుకలను సోమవారం ఆలయ ఆవరణలోలెక్కింపు నిర్వహించారు. నాణెముల ద్వారా రూ.34,719, నోట్ల ద్వారా రూ.3,55,445 కలిపి మొత్తం రూ.3,90,164 ఆదాయం వచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్స్ ఇన్‌స్పెక్టర్ బేల్‌సింగ్, ఆలయ ఈవో సులోచన, ఆలయ రెనోవేషన్ కమిటీ మెంబర్ సుధాకర్, ఆర్ఐ సూర్యనారాయణ,



కరూర్ వైశ్యాబ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ డి.రవికుమార్, క్యాషియర్ నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరో వార్డులో అన్నదానం

***కొత్తగూడెం అర్బన్, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:***



మున్సిపాలిటీ పరిధిలోని రామవరం ఆరో వార్డులోరి శివాలయం వద్ద ఏర్పాటు చేసిన కనకదుర్గ నవరాత్రులు ముగింపు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, కౌన్సిలర్ ధర్మరాజు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో అంబేద్కర్ భవనాన్ని నిర్మించాలి

***కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:***



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన్ నిర్మించేందుకు ఇప్పటికే కోటి రూపాయలు కేటాయించగా.. పాల్వంచ, భద్రాచలంలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు ప్రభుత్వం రూ.40 లక్షలు మంజూరు చేసిందని, జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవనాన్ని నిర్మించాలని నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం మాలమహానాడు జిల్లా యువజన అధ్యక్షుడు దారా వరుణ్ కలెక్టర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. రవికిరణ్, సాక బాలకృష్ణ, దేవా తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టాలి

***సుజాతనగర్, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:***



సుజాతనగర్ నుంచి రామవరం వెళ్లే మార్గమధ్యలో ఎదుళ్లవాగుపై నిర్మించిన పాత బ్రిడ్జి కూలిపోయినందున సుజాతనగర్ మండల పరిధిలోని సీతంపేట పంచాయతీ గోల్కొండ, రెడ్డిపాలెం, కోమటిపల్లి గ్రామ పంచాయతీ, చింతలతండా, మర్రితండా, నిమ్మలగూడెం పంచాయతీల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ రాజేష్‌నాయక్ అన్నారు. సోమవారం కలెక్టర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ పంచాయతీలకు ఎలాంటి రవాణా సౌకర్యం లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, బస్సు రాక విద్యార్థిని విద్యార్థులు సమయానికి పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లలేకపోతున్నారని, ప్రజల ఇబ్బందులను గుర్తించి వెంటనే వంతెన నిర్మాణం చేపట్టాలని కోరారు.

## సామాజిక తనిఖీ పారదర్శకంగా ఉండాలి

***ములకలపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త :***

ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా జరిగే పనులపై సామాజిక తనిఖీ పారదర్శకంగా ఉండాలని ఎంపీడీవో నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ములకలపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ బృందంతో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 నుంచి 2022 వరకు మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద రూ.22.40కోట్ల మేరకు పనులు జరిగాయని, వీటిపై మంగళవారం నుంచి బృందాల వారీగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ తనిఖీలకు స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు. అలాగే ఆడిట్ బృందం పారదర్శకంగా క్షేత్రస్థాయిలోకి వెళ్లి సామాజిక తనిఖీని చేపట్టి నివేదిక అందజేయాలని కోరారు. ఈ సదస్సులో ఎంపీవో లక్ష్మయ్య, ఏపీవో విజయలక్ష్మి, ఈసీ వీరభద్రం, సోషల్ ఆడిట్ బృందం సభ్యులు పాల్గొన్నారు.




## గుడిసెలు వేసుకున్న పేదలకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు ఇవ్వాలి

***చుంచుపల్లి, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:***




గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇండ్ల స్థలాలు, ఇండ్లు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కోరారు. వెంకటేశ్వర కాలనీ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. అనంతరం వినతి పత్రాన్ని అందించారు. మండలంలోని వెంకటేశ్వర కాలనీలో సర్వే నంబర్ 137 భూమిలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్, వజ్జ సురేష్, లిక్కి బాలరాజు, భూక్యా రమేష్, ఈసం నరసింహారావు, వీరభద్రం, రాంబాబు, బాలకృష్ణ, రామకృష్ణ, నాగమణి, వసంత, నాగుదర్గ, వీరమ్మ, మోకాళ్ల రమాదేవిలు పాల్గొన్నారు.

## ప్రజాసేవకురాలు వట్టికొండ రజనీకుమారి

***చుంచుపల్లి, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:***




ప్రజా ప్రతినిధిగా, సీపీఐ నాయకురాలిగా వట్టికొండ రజనీకుమారి ప్రజా సేవకే అంకితమయ్యారని, ఆమె అకాల మృతి ప్రజలకు, పార్టీకి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్యలు అన్నారు. సీపీఐ, మహిళా సమాఖ్య నాయకురాలు, గౌతంపూర్ పంచాయతీ వార్డు మెంబర్, చుంచుపల్లి మండల వైస్ ఎంపీపీ, సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు వట్టికొండ మల్లికార్జున్‌రావు సతీమణి వట్టికొండ రజనీకుమారి సంతాపసభను సోమవారం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మిర్యాల రంగయ్య, బండెల నర్సయ్య, గుత్తుల సత్యనారాయణ, ఏపూరి బ్రహ్మం, దుర్గారాశి వెంకటేశ్వర్లు, వై.శ్రీనివాస్‌రెడ్డి, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, గనిగళ్ల వీరస్వామిలు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

***పాల్వంచ రూరల్, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:***

ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత శిక్షణతో కూడిన ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు పాల్వంచ మండల మార్గదర్శకుడు చందులాల్ కోరారు. సోమవారం పాల్వంచ మండలంలోని గ్రామీణ ప్రాంత యువకులకు ఉచిత శిక్షణపై అవగాహన కల్పించారు. యువకులకు ఉచిత శిక్షణతో పాటు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని, 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన యువతీ యువకులు అర్హులని అన్నారు. ఎలక్ట్రీషియన్, బ్యూటీపార్లర్, హోటల్ మేనేజర్‌మెంట్, నర్సింగ్, బైక్ మెకానిక్, కార్ మెకానిక్ తదితర వాటిలో



శిక్షణ ఉంటుందని, అన్ని అర్హత పత్రాలతో హాజరుకావాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరింత సమాచారం కోసం 9866445473 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## టాడు ఆధ్వర్యంలో మండల కమిటీ ఏర్పాటు

***చంద్రుగొండ, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:***

తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ (టాడు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోకలగూడెం అడ్డా కమిటీని ఏర్పాటు చేశారు. నూతన అధ్యక్షుడిగా బి.గోపి, కారర్యదర్శిగా రాంజిలను ఎన్నుకున్నారు. వీరి ద్వారా మిగతా కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు మౌలాలిబాబా, మర్రికృష్ణ, ఐబీ చారీ, బానోత్ నాగేశ్వరరావు, నరేష్, రమేష్, జానీలు పాల్గొన్నారు. అడ్డ గౌరవ సభ్యులుగా గుగులోత్ శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు.



# బాణసంచాలు విక్రయాలకు లైసెన్సులు తప్పనిసరిగా తీసుకోవాలి

**కలెక్టర్ అనుదీప్**

**కొత్తగూడెం, అక్టోబర్ 10 – ప్రభాతవార్త:**



దీపావళి పండుగకు బాణసంచాలు విక్రయాలు నిర్వహణకు వ్యాపారస్తులు తప్పని సరిగా లైసెన్సులు తీసుకోవాలని కలెక్టర్ అను దీప్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమా వేశ మందిరంలో దీపావళి పండుగకు బాణ సంచాలు విక్రయాలు, ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, పంచాయతీరాజ్, మున్సి పల్ అధికారులతో మాట్లాడారు. ఈ నెల 189వ తేదీలోగా ఆర్డీవో, సబ్ కలెక్టర్ కార్యాల యాల్లో దరఖాస్తులు చేసుకోవాలని, 18 తరువా త లైసెన్సులు జారీకి వచ్చిన ధరఖాస్తులు పరిగణలోకి తీసుకోమన్నారు. బాణసంచా దుకాణాలు, స్టోరేజీ నిల్వలకు జనావాసాలు దూరంగా ఏర్పాటు చేయాలని, లైసెన్సులు జారీ కోసం పోలీస్, విద్యుత్, అగ్నిమాపక, తహసీల్దార్లు, నో అబ్జక్షన్ ధృవీకరణాలు జారీ చేయాలని, నో అబ్జక్షన్ ధృవీకరణాలు జారీ చేసిన తరువాత మాత్రమే లైసెన్సులు జారీ చేయడం జరుగుతుందని అన్నారు. బాణసంచా దుకాణాలు ఏర్పాటులో దుకాణానికి దుకాణానికి మధ్య దూరం ఉండాలని అన్నారు. కొత్తగూడెం లోని ప్రగతి మైదానం, రామవరం, చుంచుపల్లి, రుద్రంపూర్ టెంపుల్ ఏరియాలో, చంద్రుగొండలో బియ్యం మిల్లు ప్రాంతంలోని బహిరంగ ప్రదేశంలో, సుజాతనగర్, పాల్వంచ, భద్రాచలంలో అయ్యప్ప స్వామి గుడి వద్ద, ఇల్లెందులో సింగరేణి మైదానం, మణుగూరులో లారీ కార్యాలయం వెనుక గ్రౌండ్‌లో, అశ్వారావుపేటలో ఐబీ కార్యాలయం బహిరంగ ప్రదేశంలోను, అశ్వాపురంలో ఆర్టీసీ బస్టాండ్ తహసీల్దార్ కార్యాలయం రోడ్డులో దుకాణాలు ఏర్పాటుకు అనుమతి ఉన్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఎస్ఈ రమేష్, ఏఎస్పీ శ్రీనివాసరావు, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



## పోలీసుల ఆధ్వర్యంలో చెరువు సింగారం వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండలంలోని మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామమైన చెరువు సింగారంలో సోమవారం మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ మెడికల్ క్యాంపు పాల్వంచ డిఎస్పీ సత్యనారాయణ, పాల్వంచ సీఐ నాగరాజు, బూర్గంపహాడ్ ఎస్ఐ సంతోష్ ఆధ్వర్యంలో మొరంపల్లి పీహెచ్‌సి డాక్టర్ స్పందన, వారి బృందం చెరువు సింగారంలోని సుమారు 200 మంది ఆదివాసీ గిరిజనులకు ఉచిత వైద్యం అందించి వారికి కావలసిన మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాల్వంచ సిఐ నాగరాజు మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతంలో ఉంటూ వైద్యానికి ఇబ్బంది పడుతూ ఉంటారనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశానుసారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని చెరువు సింగారం ఆదివాసీ గిరిజనలందరూ సద్వినియోగం చేసుకున్నందుకు చాలా సంతోషం అన్నారు. ఆదివాసీ, గిరిజనులకు భద్రాద్రి జిల్లా పోలీస్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు. విద్య, వైద్యం, నీటి సరఫరా అన్ని రంగాల్లో మీకు సహాయం చేయడానికి భద్రాద్రి పోలీస్ ముందు ఉంటుందని హామీ ఇచ్చారు. యువత చెడు మార్గంలో నడవదని ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చి మిమ్మల్ని ఇబ్బంది పట్టినట్టయితే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని సూచన ఇచ్చారు. ఈ సందర్భంగా చెరువు సింగారం ఆదివాసీ గిరిజనులందరూ ఇంత మారుమూల ప్రాంతంలో ఇంత పెద్ద ఉచిత మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసినటువంటి జిల్లా పోలీస్ యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## 14న సదరన్ ఇండియా సైన్స్ డ్రామా పోటీలు

**- డీఈవో సోమశేఖరశర్మ**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 10 – ప్రభాతవార్త:**



ఈ నెల 14వ తేదీన కొత్తగూడెంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి సదరన్ ఇండియా సైన్స్ డ్రామా పోటీలు నిర్వహిస్తోన్నట్లు డీఈవో సోమశేఖరశర్మ చెప్పారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలైన జిల్లా పరిషత్, ఉన్నత, రెసిడెన్షియల్, కేజీబీవీ, మైనార్టీ, మోడల్ గురుకుల, ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు మాత్రమే ఈ పోటీల్లో పాల్గొనడానికి అర్హులు. 6వ తరగతి నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులు మాత్రమే పాల్గొనడానికి అర్హులని తెలిపారు. 'స్టోరీస్ ఆఫ్ వెక్సిన్స్ – పాండమిక్.. సోషల్ అండ్ సైంటిఫిక్ ఇస్యూష్ – టెక్నాలజీ ఇన్నోవేషన్ ఫర్ ఇంప్రూవింగ్ క్వాలిటీ ఆఫ్ లైఫ్, బేసిక్ సైన్స్ అండ్ సస్టాయినబుల్ డెవలప్‌మెంట్' తదితర అంశాలపైన డ్రామా ప్రదర్శించాల్సి ఉంటుందన్నారు. డ్రామా ప్రదర్శన నిడిమి 25–30 నిమిషాల పాటు ఉంటుందని, డ్రామాలో 5 – 10 మంది విద్యార్థులు పాల్గొనవచ్చని అన్నారు. మరింత సమాచారం కోసం డీఎస్‌వో డీఎస్‌వో చలపతిరాజును 9247296012 నంబర్‌కు సంప్రదించాల్సిందిగా కోరారు. అదేరోజు రోల్‌ప్లే డ్రామా పోటీలు కూడా జరుగుతాయని డీఈవో పేర్కొన్నారు.

## సింగరేణి ఉద్యోగులు కళా రంగాల్లో సత్తా చాటాలి




**మణుగూరు ఏరియా ఇంచార్జి జీఎం జి.నగేశ్వరరావు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆక్టోబర్10ః**

సింగరేణి ఉద్యోగులు కళా రంగాల్లో కోల్ ఇండియా స్థాయిలో సత్తా చాటాలని మణుగూరు ఏరియా ఇంచార్జి జీఎం జి.నాగేశ్వరరావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ సీఈఆర్ క్లబ్ నందు డబ్ల్యూపీఎస్అండ్‌జీఏ ఆధ్వర్యంలో మణుగూరు, ఇల్లందు ఏరియాల సింగరేణి ఉద్యోగ కళాకారులకు నిర్వహించిన కల్చరర్ మీట్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ యాజమాన్యం కళా రంగాలను ప్రోత్సహిస్తుందని, సింగరేణి ఉద్యోగుల కళాకారుల పట్ల ప్రత్యేక శ్రద్ద తీసుకుంటుందని అందులో భాగంగానే కల్చరర్ మీట్ కార్యక్రమం ప్రతి సంవత్సరం నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, డిజిఎం(పర్సనల్) ఎస్.రమేష్, పర్సనల్ ఆఫీసర్ వి.రామేశ్వరరావు, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, డి.వీరభద్రయ్య, జాన్‌వెస్లీ, జోసఫ్ పాల్గొన్నారు.

## మైనార్టీ 15 సూత్రాల పథకాన్ని అమలు చేయాలి

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 10 – ప్రభాతవార్త:**



ప్రధానమంత్రి మైనార్టీ 15 సూత్రాల పథకాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని ఆ పథకం జిల్లా సభ్యులు మహ్మద్ యాకూబ్‌పాషా కోరారు. సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ అనుదీప్‌ను కలిసి వినతి పత్రం అందించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు, మైనార్టీలకు దరిచేరాలనే ఉద్దేశంతోనే ఏర్పాటు చేసిన ఈ పథకం జిల్లాలో అమలుకు నోచుకోవడం లేదని, ప్రతీ మూడు నెలలకొకసారి నిర్వహించాల్సిన సమీక్షా సమావేశాలు గత నాలుగేళ్లుగా జరగడం లేదని, ఇకనైనా సమావేశాలు జరిగేలా చూడాలని కోరారు.

## ఈనెల 16న గ్రూప్1 పరీక్ష

**- కలెక్టరేట్‌లో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు : కలెక్టర్**

**కొత్తగూడెం, అక్టోబర్ 10 – ప్రభాతవార్త:**

ఈ నెల 16వ తేదీన జరగనున్న గ్రూప్1 పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల సమస్యలు, సలహాలు,పరీక్షా కేంద్రాల సమాచారం తెలుసుకోవడానికి వీలుగా కలెక్టరేట్‌లో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ అనుదీప్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో అధికారులతో ఆయన సమీక్షించారు. పరీక్ష నిర్వహణకు విధులు కేటాయించిన సిబ్బంది సర్వం సన్నద్ధంగా ఉండాలని, కలెక్టరేట్‌లో 08744–241950 నంబర్‌తో ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు హెల్ప్‌డెస్క్ పని చేసే విధంగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 9392919743 నంబర్‌తో ఏర్పాటు చేసిన వాట్సాప్ 24 గంటలు పనిచేస్తుందని అన్నారు. జిల్లాలో గ్రూప్1 పరీక్ష నిర్వహణకు 23 కేంద్రాలు ఏర్పాటు చేశామని, వాటిలో కొత్తగూడెంలో 10, పాల్వంచలో 8, లక్ష్మీదేవిపల్లిలో 4, సుజాతనగర్‌లో ఒకటి ఏర్పాటు చేశారని, 327 తరగతి గదులు సిద్ధం చేయాలని, ప్రతీ పరీక్షా కేంద్రంలో సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలన్నారు. 8 రూట్‌లుగా విభజించి 8 మంది లైజన్ అధికారులను, 23 మంది చీఫ్ సూపరింటెండెంట్‌లు, 23 మంది సహాయ లైజనింగ్ అధికారుతో పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, విద్యుత్‌శాఖ ఎస్ఈ నరేష్, ఏఎస్పీ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్లు నవీన్, శ్రీకాంత్, డీఆర్‌వో అశోక్ చక్రవర్తి, ఆర్డీవో స్వర్ణలత, తహసీల్దార్‌లు పాల్గొన్నారు.

## డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో కల్చరల్ మీట్

**కొత్తగూడెం స్పోర్ట్స్, అక్టోబర్ 10 – ప్రభాతవార్త:**



సింగరేని కొత్తగూడెం ఏరియా డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో కొత్తగూడెం, కార్పోరేట్ మధ్య రీజినల్ స్థాయి కల్చరల్ మీట్ ప్రారంభమైంది. ఇవ్యూటీ జీఎం సముయేల్ సుధాకర్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు పాల్గొని ఈ కల్చరల్ మీట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పీవో సుధాకర్, ఎంసీ పాస్‌నెట్, రాజశేఖర్‌రావు, వినయ్, అశోక్, సదానందం, క్రీడాకారులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి కేసీఆర్

**- నూతన రుణాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**చుంచుపల్లి, అక్టోబర్ 10 – ప్రభాతవార్త:**



రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మం డలంలోని హౌసింగ్ బోర్డులో ఉన్న సొసైటీ కార్యాలయంలో నూతన పంట రుణాలు సుమారు రూ.60 లక్షలను ఆయన రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, ఏఎంసీ చైర్మన్ రాంబాబు,ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ వైస్ చైర్మన్ కూచిపూడి జగన్‌లు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసంతోనే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు

**-న్యాయమూర్తి నీలిమ**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**




భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డులో గల మానవసేవ ఓల్డేజ్ హోం నందు సోమవారం మెంటల్ హెల్త్‌డేను పురస్కరించుకుని మండల న్యాయసేవా సంస్థ భద్రాచలం ఆధ్వర్యంలో మెడికల్ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన న్యాయమూర్తి ఎం.నీలిమ మాట్లాడుతూ .. మానసిక ఉల్లాసంతోనే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జడ్జీ సూచించారు. అనంతరం డా.సునీల్ ఆధ్వర్యంలో వృద్ధులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తిరుమలరావు, పేరాల వెంకటేశ్వర్లు, రమణ, సంధ్య, తరుణి పాల్గొన్నారు.

# ఖమ్మంలో దుకాణాల సముదాయం కూల్చివేతకు రంగం సిద్ధం

**పాత చేపల మార్కెట్ వద్ద బారీగా మోహరించిన పోలీసులు**

**కోర్టు ఆదేశాలతో దుకాణదారులను ఖాళీ చేయిస్తున్న పోలీసులు, మున్సిపల్ సిబ్బంది**






**ఖమ్మం,ప్రభాతవార్త, అక్టోబర్ 10ః**
ఖమ్మం నగరంలోని వైరా రోడ్డు పాత చేపల మార్కెట్ వద్ద ఉన్న దుకాణాల సముదాయాలను తొలగించేందుకు అధికార యంత్రం రంగంలోకి దిగింది. హైకోర్టు ఆదేశాలతో పోలీసులు, మున్సిపల్,రెవిన్య సిబ్బంది జేసీబీలు ఇతర యంత్రాలతో రంగంలోకి దిగారు. ఆరోగ్య హాస్పటల్ సమీపంలో ఉన్న ప్రభుత్వానికి చెందిన దుకాణాలకు సంబంధిత నిర్వాహకులు తక్షణమే ఖాళీచేయాలని, గతంలో పలుమార్లు అధికారులునోటీసులు జారీ చేసినప్పటికి ప్రయోజనం లేకుండాపోయింది. హైకోర్టును ఆశ్రయించడంతో హైకోర్టు ఆదేశాల మేరకు బలవంతంగా దుకాణాలను ఖాళీ చేసేందుకు భారీగా పోలీసు బలగాలు మోహరించాయి. నగరపాలక సంస్థ సిబ్బంది, రెవిన్యూ యంత్రాంగం రంగాల్లో కొద్దిగా దుకాణాలను ఖాళీచేయించి జేసీబి సహాయంతో ఆయా దుకాణాలను తొలగించేందుకు రంగంలోక ిదిగారు. దుకాణదారులు నుంచితీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడం, ఆయా దుకాణాలను ఖాళీ చేసేందుకు నిరాకరించడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. డీసీపీ, ఏసీపీ, పోలీస్ స్టేషన్లకు చెందిన సీఐలు, ఎస్సైలు పోలీసు బలగాలు మోహరించాయి. ఖమ్మం అర్బన్ తహాశీల్దార్, నగరపాలక సంస్థ అధికారులు ఘటన స్దలానికి చేరుకొని పరిస్దితులు ఎప్పటికప్పుడు సమీక్షిసూనత వాహనాలద్వారా షాపులలో ఉన్న వస్తువులను బలవంతంగా తరలించే పనిలో నిమగ్నమయ్యారు. మీకు ఏమైనా సమస్యలు ఉంటే కోర్టు ద్వారా పరిష్కారం పొందవచ్చని పోలీసు అధికారులు షాప్ నిర్వాహకులకు తెల్చి చెప్పారు. చేసేది లేక దుకాణాదారులు తమ వస్తువులను వాహనాల ద్వారా తరలించే పనిలో నిమగ్నమయ్యారు.రూ. కోట్లాది విలువ చేసే ప్రభుత్వ భూములను కొందరు ఖాజేసేందుకు ఇటువంటి చర్యలు పాల్పడుతున్నారని దుకాణదారులు ఆరోపిస్తున్నారు.






## బీఎస్పీ పార్టీలోకి చేరికలు

**ఖమ్మం, ప్రభాతవార్త, అక్టోబర్ 10, ప్రభాతవార్త ః**
బీఎస్పీ జిల్లా అద్యక్షుల డా॥ అల్లిక వెంకటేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీల నుండి 30కుటుంబాలు బీఎస్పీ పార్టీలో చేరారు. గంధసిరి గ్రామంలో జిల్లా నాయకులు చావగాని వెంకట నాగ ప్రసాద్ ఆద్వర్యంలో చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి డా॥ పీసీ వీరస్వామి, ఆముదాల వీరబాబు, వినుకొండ శ్రీకాంత్, జల్లి వినోద్, జల్లి కృపారక్ష, జలాది ఏసు,రాయబారపు వెంకయ్య,పంది లక్ష్మణ్, మరపొంగు లక్ష్మీ, జాలాది జయమ్మ, జల్లి విజయ పాల్గొన్నారు.

## రిలే నిరాహార దీక్షలు విరమణ

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**



సీడబ్ల్యూసీ, ఏపీ సంయుక్త ఆధ్వర్యంలో పోలవరం బ్యాక్ వాటర్ ముంపుపై అధ్యయనానికి కమిటీ నియామకానికి కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ అంగీకరించినందుకు స్వాగతిస్తూ జేఏసీ ఆధ్వర్యంలో 53 రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు చెన్నం సత్యనారాయణ, భద్రాద్రి పరిరక్షణ సమితి అధ్యక్షులు బూసిరెడ్డి శంకర్‌రడెడ్డి చేతులమీదుగా నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా భద్రాద్రి పరిరక్షణ సమితి అధ్యక్షులు బూసిరెడ్డి శంకర్‌రెడ్డి మాట్లాడుతూ .. 53 రోజులుగా మండల కేంద్రంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షల శిభిరాన్ని ప్రజాప్రతినిదులు సందర్శించకపోవడం విచారకరమని ఎద్దేవా చేశారు. భవిష్యత్తులో వారు భద్రాచలం శ్రీరాముని యొక్క ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. జేఏసీ తరుపున చేపట్టబోవు నిరసన కార్యక్రమాలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమస్యను భద్రాద్రి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గవర్నర్ తమిళసై సౌందరరాజన్ దృష్టికి తీసుకుని వెళ్ళి సమస్య పరిష్కార దీక్షగా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. జేఏసీ కన్వీనర్ కే.వీ.రమణ మాట్లాడుతూ .. సోమవారం దీక్షలు 53వ రోజుకు చేరుకున్నాయని, కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరిగిన చర్చల్లో సీడబ్ల్యూసీ, ఏపీ సంయుక్తంగా ఆధ్యాయన కమిటీ నియమిస్తామని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలో అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగిన ఉద్యమ పోరాట ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకుందని తెలియజేశారు. బూర్గంపహాడ్ మండలంలో గోదావరి వరద బాధిత గుర్తించి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ఆర్ అండ్ ఆర్ పరిహారం ప్రకటించాలని, మా నినాదం త్వరలోనే నెరవేరబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇప్పటివరకు సహాయసహకారాలు అందించిన ప్రజాప్రతినిధులకు, గ్రామపెద్దలకు, మహిళలకు, మత సంఘాలు, కులసంఘాలకు, వర్తక సంఘాలకు వివిధ రాజకీయ పార్టీ నేతలకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు చెన్నం సూర్యనారాయణ, భూపల్లి నర్సింహారావు, సర్పంచ్ జక్కం సుబ్రహ్మణ్యం, వర్తక సంఘం అద్యక్షులు డా.విష్ణువర్ధన్, ఉపాధ్యక్షులు గూడూరు వెంకన్న, జేఏసీ ప్రధాన కార్యదర్శి దామర శ్రీను, మహిళా ఇంచార్జ్ కుంజా వెంకటరమణ, సభ్యులు ఎస్కే గౌస్యభేగం, పోలుకొండ ప్రభాకర్, రాయల వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దేపంగి రమణయ్య, ఎస్కే దస్తగిరి, ఎస్కే నసీరుద్దీన్, మహిసాక్షి రామసీత, కనసాని పావని, బుయన ఆదెమ్మ, పుట్టి చంద్రకళ, పుట్టి ఈశ్వరమ్మ, భయ్యా రాము, బర్ల తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి : కలెక్టర్

**కొత్తగూడెం, అక్టోబర్ 10 – ప్రభాతవార్త:**
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించాలని జిల్లాకలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నర్విహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలు అందజేసిన ధరఖాస్తులను పరిష్కరిం చాలని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తున్నట్లు చెప్పారు. ధరఖాస్తులను పరిశీలించి సకాలంలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయరన జిల్లా అధికారులకు సూచించారు. ఈ సమా వేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈవో విద్యాలత, డీఆం "డీవో మధుసూధన్‌రాజు, డీపీవో రమాకాంత్, మహిళా సంక్షేమ అధికారి వరలక్ష్మీ, ఎస్సీ అభివృద్ధి అధికారి అనసూర్య, పీఆర్ఈఈ సుధాకర్, మంగ్యా, ఉద్యాన అధికారి మరియన్న పాల్గొన్నారు.

# మూనాళ్ల ముచ్చటే..



**- ఆరు నెలలకే అసలు రంగు బయటపడ్డ వైనం**

**- డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కురుస్తున్నాయంటూ తహసీల్దార్‌కు వినతి**

**చంద్రుగొండ, అక్టోబర్ 10 – ప్రభాతవార్త:**
చంద్రుగొండలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇళ్లను ఎంపీ నామా నాగేశ్వరరావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు చేతుల మీదుగా హంగుర్భాటంగా ప్రారంభించి లబ్దిదారులకు అందజేశారు. కనీసం ఆరు నెలలు కూడా గడవకముందే ఇల్లు అన్ని కురుస్తున్నాయి. కొన్ని కుంగిపోయి అసలు రంగుబయటపడింది. సోమవారం డబుల్‌బెడ్‌రూం లబ్దిదారులు స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం చంద్రుగొండలో నిర్మించిన డబుల్ ఇళ్లు వచ్చినవి అన్న ఆనందం 6 నెలలు గడవకముందే అధికారుల అసలు రంగు బయటపడిందన్నారు. ప్రభుత్వం ఐదారు కోట్లతో పేదల కోసం 40 డబుల్‌బెడ్‌రూం ఇళ్లను నిర్మిస్తే అధికారులు నిర్లక్ష్యం లేక మామూలు మత్తులో మునిగో సదరు కాంట్రాక్టర్‌తో చెయ్యి కలపడంతో నాసిరకంగా నిర్మించడంతో ఇప్పుడే అన్ని స్లాబులు కురుస్తున్నాయి. కొన్ని ఇండ్లు అయితే ప్రారంభించక ముందే అధిక వర్షాలకు నీటిలో మునిగి ఇండ్లలో ఫ్లోరింగ్‌లో నీరు నిలవచేరి ఎక్కడకు అక్కడ పగుళ్ల వచ్చాయి. గుంటలబడ్డ గదుల్లోనే నానా ఇబ్బందులు పడుతూ కాలం వెళ్లదీస్తున్నామన్నారు. దాదాపు ఇండ్లను ప్రారంభించి నాలుగు నెలలు కావస్తున్నా ఇంతవరకు విద్యుత్ కనెక్షన్లు కూడా ఇవ్వలేదు. నీటి సౌకర్యం కూడా సరిగా లేదు. రోడ్డు



సదుపాయం లేక ఇండ్ల చుట్టూ నీరు నిలవచేరి ఎటూ వెళ్లలేక నిలువ చేరిన నీటిలో దోమలు చేరి అవి కుట్టడంతో పలు రోగాల బారిన పడుతున్నామన్నారు. ఆఖరికి కొన్ని ఇండ్లలో బాత్‌రూములకు డోర్లు కూడా ఏర్పాటు చేయకపోవడంతో మహిళలు పడే బాధలు బయట చెప్పుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మేము పడుతున్న బాధలను పంచాయతీ పాలకవర్గాన్ని దృష్టిలో తీసుకెళ్తే ఇంత వరకు అధికారికంగా తహసీల్దార్ లబ్దిదారుల పేర్లను మాకు ఇవ్వలేదంటూ వారు తెలుపుతున్నారు. ఎవర్ని అడగాలో ఎవరితో మా గోడు చెప్పుకోవాలో అర్ధం కాక గత నాలుగు నెలల బట్టి విద్యుత్ లేకుండానే ఇండ్లలో దోమలలోనే ఉంటున్నాం అంటూ తెలిపారు. తహసీల్దార్ అయినా మా బాధలు తీరుస్తాడు అని వారికి వినతి పత్రం ఇచ్చామన్నారు. వారు కూడా పట్టించుకోకపోతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. వీరికి మద్దతుగా కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బొర్రా సురేష్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కాకా మహేష్‌లు ఉన్నారు.






## రెవెన్యూ సిబ్బంది విధులను అడ్డుకున్న వీఆర్ఏలు

అశ్వాపురం,అక్టోబర్10,ప్రభాతవార్త.



తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం గత 78రోజులుగా సమ్మెచేస్తున్న వీఆర్ఏలు సోమవారం రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు రెవెన్యూ సిబ్బందిని కార్యాలయంలోకి వెళ్లకుండా గేటుముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.వీఆర్ఏల ఐక్యత వర్ధిల్లాలని,55యేండ్లు నిండిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలివ్వాలని,తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేశారు. వీఆర్ఏలు శేఖర్, నాగయ్య,ప్రదీప్,టి వెంకట్, నరేష్‌రెడ్డి, రాజకుమార్, వెంకటేశ్వర్లు, కన్నమ్మ,ముత్యం,కొండా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు ఆత్మీయ ఘన సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్10:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో వివిధ గనులు, డిపార్టుమెంట్లలో పని చేసి పదవీ విరమణ చేసిన సింగరేణి ఉద్యోగులను సింగరేణి కాలరీస్ ముస్లిం ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోషియేషన్, మహ్మదీయ మజీద్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇటీవల పదవీ విరమణ చేసిన సైయ్యద్ మోహినుద్దీన్, మహ్మద్ రఫీ, షేక్ యాకూబ్ అలీ, జాఫర్, ఇంద్రీస్ అహ్మద్‌లను శాలువ, జ్ఞాపికలతో అసోషియేషన్, మజీద్ కమిటీ సభ్యులు సంయుక్తంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్‌రావూఫ్, ఎండీ అమీన్, ఎండీ అబీబ్, మహ్మద్ షాబుద్దీన్, కలీమ్ పాషా, అమానుల్లా, ఎండీ షబ్బీర్‌పాషా, అన్వర్‌భేగ్, యూసఫ్, గఫార్, ఫర్వేజ్, నూర్ అహ్మద్, ఎండీఎస్ బాబా, హుస్సేన్ పాల్గొన్నారు.

## తహసీల్ కార్యాలయం దిగ్బంధం

### అధికారులు లోనికి రాకుండా అడ్డగించిన వీఆర్ఏలు

కరకగూడెం,ప్రభాతవార్త:

కరకగూడెం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయాన్ని సోమవారం విఆర్ఏలు దిగ్బంధం చేశారు.గత 78 రోజులుగా న్యాయ పరమైన డిమండ్ల సాధనకు సమ్మె చేపట్టినా,ప్రభుత్వం స్పందించక పోవడంతో కార్యలయాన్ని దిగ్బంధం చేసి అధికారులు లోనికి రాకుండా అడ్డుకున్నారు.దీంతో కార్యాలయానికి పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు ప్రభుత్వం తీరుపై అసహనం వ్యక్తం చేశారు.78 రోజులుగా విఆర్ఏలు సమ్మె బాట పట్టినప్పటి నుంచి రెవిన్యూ పనులు మందకోడిగా సాగుతున్నాయని.కార్యాలయానికి వచ్చిన ప్రజలు ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో ప్రవీణ్,బుచ్చిరాములు,వీఆర్ఏల జేఏసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి కేసీఆర్‌కు గిరిజనులు రుణపడి ఉంటారు

### గిరిజనుల ఆత్మగౌరవం పెరిగేలా ప్రత్యేక భవనాలు

### మణుగూరులో పోడు సర్వే పరిశీలించిన ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు వట్టం రాంబాబు



మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్10:

తెలంగాణ రాష్ట్ర గిరిజనులు ఆత్మగౌరవం పెరిగేలా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకంగా హైదరాబాద్‌లో ఆదివాసీలకు, బంజారులకు ప్రత్యేకంగా భవనాలు నిర్మించి ఇచ్చారని, 10 శాతం రిజర్వేషన్ కల్పించడంతోపాటు, పోడు భూములకు పట్టాలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారని యావత్ తెలంగాణ రాష్ట్రం గిరిజనులు సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటారని టీఆర్ఎస్ పార్టీ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు వట్టం రాంబాబు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మండలంలోని ముత్యాలమ్మనగర్, పగిడేరు గ్రామపంచాయతీల్లో పోడు భూముల సర్వేను పరిశీలించి పోడు సాగుదారులను కలిసి మాట్లాడారు. ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అసెంబ్లీ వేదికగా రాష్ట్రంలో ఉన్న అందరి పోడు దారులకు పట్టాలు ఇవ్వాలని కోరారన్నారు. అంతే కాకుండా నేను ఉన్నానంటూ పోడు సాగుదారులందరికి భరోసా ఇస్తూ ఫారెస్టు అధికారులను పోడు రైతుల జోలికి వెళ్లవద్దంటూ అనేక మార్లు చెప్పారన్నారు. పోడు అంశాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి జీవో నెం.140 ద్వారా పోడు భూములు సాగుచేసుకునే రైతులకు న్యాయం జరిగేలా కృషి చేశారని, గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ఇచ్చే విషయంలో కీలక భూమిక పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన నాయకులు సకిని బాబురావు, మందారి సతీష్, సుతారి వెంకన్న, సర్పంచ్‌లు కొమురం జంపేశ్వరీ, బొగ్గం రజిత తదితరులు పాల్గొన్నారు.

## పోడుభూముల సర్వే రికార్డులను పరిశీలించిన ఐటీడీఏ పీఓ

అశ్వాపురం,అక్టోబర్10,ప్రభాతవార్త.



మండలపరిధిలోని మొండికుంట,మల్లెలమడుగు పంచాయితీల పరిధిలో చేపట్టిన పోడుభూముల సర్వే,సర్వే రికార్డులను సోమవారం భద్రాచలం సమీకృత గిరిజాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడుభూముల సర్వేను త్వరిగా పూర్తిచేసి లబ్దిదారులందరికి న్యాయం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్,ఎంపీడీఓ వరప్రసాద్,ఎంపీఓ శ్రీనివాస్, ఆర్ఓఎఫ్ఆర్ డిటి శ్రీనివాస్,ఏపీఓ సూరం సీతారామయ్య,ఎఫ్‌బీఓ రమేష్,ఎఫ్ఆర్‌సి కమిటి చైర్మన్ కొమరం నర్సింహారావు,కార్యదర్శి తెల్లం లాలయ్య,పంచాయితీ కార్యదర్శులు సైదులు,బిందు,మల్లెలమడుగు పంచాయితీ గుమస్తా యెడెల్లి శ్రీను,పోడు సాగుదారులు పాల్గొన్నారు.

## ఉధృతం అవుతున్న వీఆర్ఏల నిరసన

### -తహసీల్దార్ కార్యాలయానికి తాళం వేసిన వీఆర్ఏలు

పినపాక ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి వీఆర్ఏలు సోమవారం తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు తహసీల్దార్ విక్రమ్ కుమార్‌ని కార్యాలయ సిబ్బందిని విధులకు వెళ్ళకుండా కార్యాలయానికి తాళం వేసి అడ్డుకున్నారు. అనంతరం విఆర్ఏల సంఘం నాయకులు కొండయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత 78 రోజుల నుండి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలంటూ నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికి స్పందించకపోవడం అన్యాయం అని అన్నారు. అందులో బాగంగా రాష్ట్ర ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టం అని తెలిపారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ అసెంబ్లీలో విఆర్ఏలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వెంటనే పీఆర్సీ ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించి సమ్మె కాలానికి కూడా వేతనం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏలు రోశయ్య, నరసింహారావు, జగదీష్, రమేష్, రమణ, చందు తదితరులు పాల్గొన్నారు.



# తెరాస పాలనలో ప్రజల బతుకుల్లో మార్పు ఏది...!

### -ఎన్ని కుప్పిగంతులు వేసిన తెలంగాణలో బిజేపి జెండా ఎగరడం ఖాయం..

### -ప్రజలకు అబద్ధపు హామీలివ్వడం కేసిఆర్ సర్కార్‌కు అలవాటే

### -ప్రజల దృష్టిని మరల్చేందుకే జాతీయ పార్టీ..

### -బిజేపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి

కాటారం, అక్టోబర్ 10, ప్రభాతవార్త



ఎనిమిది సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీకి అధికారం ఇచ్చిన తెలంగాణ ప్రజల బ్రతుకుల్లో మార్పు ఏదని బిజేపి కాటారం మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి ప్రశ్నించారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ..రాజ్యాంగం కల్పించిన హక్కులతో ప్రజాస్వామ్య దేశంలో పార్టీల పేరు మార్చడం సహజమేనని, కేవలం ప్రచార ఆర్భాటాలతో జాతీయ స్థాయిలో కేసిఆర్, కేసిఆర్ కుటుంబం ఏదో సాధించినట్లు ప్రచార సాధనాల్లో ఊదరగొట్టడం హాస్యస్పదంగా ఉందన్నారు. ప్రజల మనోభావాలతో ఆడుకోవడం, అబద్ధపు హామీలు ఇవ్వడం, ఓట్ల కోసం ఎన్నికల సమయంలో మభ్యపెట్టే మేనిఫేస్టోలు రూపొందించడం కేసిఆర్ కుటుంబానికి అలవాటేనని అన్నారు. టిఆర్ఎస్‌ఉ ప్రజల్లో ఉన్న వ్యతిరేఖ భావనను పక్కదారి పట్టించేందుకే జాతీయ పార్టీ అనే సాకుతో ముందుకు వచ్చినట్లుందన్నారు. వేగంగా ప్రజల్లో మద్ధతు కూడగట్టుకుంటున్న బిజేపిని నేరుగా ఎదుర్కోలేక పార్టీల పేరు మార్పు, హెలికాప్టర్లు, విమానాలు అని ప్రచారం చేసుకుంటూ ప్రజల దృష్టిని మరలిచే యత్నంలో భాగమే ఈతతంగం అని అన్నారు. కేసిఆర్, కేసిఆర్ కుటుంబం ఎన్ని కుప్పిగంతులు వేసినా రానున్న ఎన్నికల్లో బిజేపిని ఎదుర్కోనే అవకాశం ఏమాత్రం లేదన్నారు. ప్రజల మద్ధతుతో తెలంగాణ గడ్డపై సగర్వంగా బిజేపి జెండా ఎగరవేయడం తథ్యం అన్నారు. మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డితో పాటు మండల ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్ర ప్రసాద్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండం మల్లారెడ్డి, సీనీయర్ నాయకులు పాల్గొన్నారు.

### మునుగోడులోని గిరిజన ఓట్ల కోసమే

# గిరిజన బంధు,పోడు పట్టాలు : కాంగ్రెస్



ఇల్లందురూరల్,ప్రభాతవార్త: హాజురబాద్ ఎన్నికల సమయంలో దళితల ఓట్ల కోసం దళిత బంధును ప్రవేశపెట్టినట్టే మునుగోడులోని గిరిజన ఓట్ల కోసం గిరిజన బంధు,పది శాతం రిజర్వేషన్,పోడు భూములక పట్టాలు అన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ మోస పూర్తి వాగ్ధానాలు ప్రకటించారినికాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు లక్కినేని సురేందర్,ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిండెంట్ శంకర్నాయక్ ఆరోపంచారు. సోమవారం కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.గిరిజన రిజర్వేషనులకు తాము వ్యతిరేకం కాదని నిజంగ కేసీఆర్కు గిరిజనుల అభివృద్ధి పైన చిత్తశుది ఉంటే తక్షణమే రిజర్వేషన్ అమలుకు పునుకోవాలన్నారు.అసలు పెంచిన రిజర్వేషన్ ఏ ప్రతిపథికలో అమలు చేస్తారో చేప్పాలన్నారు.ఇక పోడు రైతులను సైతం మరో మారు మోసం చేసేందుకు కుట్ర చేసిందనా న్నరు.పోడు భూములకు పట్టాలు ఇస్తామంటు ముఖ్యమంత్రి ప్రకటిస్తే మంత్రి ఎర్రబెల్లి దయాకర్ పోడు భూములకు పత్రాలు ఇవ్వటం కుదరదని కేవలం అ భూములో పంట ఫలాలను మాత్రమే పోడు రైతు పొందాలన్నారు. ఒకే ప్రభుత్వంలో ముఖ్యమంత్రిది ఒక మాట,మంత్రులది ఒక మాట ఉందన్నారు..ఇలా భిన్నమైన ప్రకటనలు చేస్తు గిరిజనులు మోసం చేస్తున్నరన్నారు.కేవలం మునుగోడులో ఉన్న గిరిజననుల ఓట్ల కోసమే ఎన్నిక డ్రామ అడుతున్నారన్నారు.గిరిజనులు కేసీఆర్ మాటలను నమ్మద్దన్నారు.ఇదిఇలా ఉండగ ఇల్లంద ులోని ఓపెన్ కాస్టులను ప్రయివేట్ పరం చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేసిందన్నారు.అందులో భాగంగానే జేకే5 ఓసీ,కోయ్యగూడెం ఓసీల తోపాటు నూతనంగ ప్రారంభంచనున్న పూసపల్లి ఓసీలను సైతం ప్రయివేట్ పరం చేస్తున్నరన్నారు.సింగరేణి కారి ్మక సంఘం ఎన్నిల సమయంలో కార్మికుల సంక్షేమ కోసం,అనేక అభివృద్ధి పనులు చేస్తానంటు,తానే స్వయంగ బొగ్గు గనులు ఉన్న జిల్లాలో భూగర్బ గనుల వద్ద,క్యాంటీన్ల వద్ద కూర్చి వేసుకోని కూర్చోని మరి స్వయంగ సమస్యలను పరిష్కరిస్తానన్న కేసీఆర్కు ఇంకా కూర్చి దొరకలేదా అంటు ఏద్దేవ చేశారు.కేవలం ఎన్నిక వచ్చినప్పుడు మాత్రమే అయన అయా వర్గాలకు చెందిన ఓటర్లు గుర్తుకు వస్తారని అప్పుడు ఇలాంటి అమలుకు సాధ్యం కాని హామీలు ఇస్తారన్నారు.ఇప్పటికేన తెలంగాణ ప్రజలు గమనించి కేసీఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ది చేప్పాలన్నారు.ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు డానియల్,మండల అధ్యక్షుడు సైదులు,సుదర్శన్ కోరి,జాఫర్, మహబుబ్,వెంకటనారయణ పాల్గొన్నారు.

## 13న దివ్యాంగులకు సహాయ పరికరాల పంపిణీ



ఇల్లెందు, ప్రభాతవార్త : ఎలక్ట్రానిక్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (ఇసీఐఎల్) సహకారంతో ఆలింలో సంస్థ, జిల్లా పరిపాలన యంత్రాంగం ఆధ్వర్యంలో ఈనెల 13న బీపీఎల్కు చెందిన దివ్యాంగులకు, విభిన్న ప్రతిభావంతులకు, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి ఉపకరణాలు, సహాయ పరికరాలను ఇల్లెందులోని మార్కెట్ యార్డులో ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఇల్లెందు ఐసీడీఎస్ సీడీపీవో లక్ష్మీప్రసన్న తెలిపారు. ఆమె మాట్లాడుతూ శిబిరానికి హాజరై పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. చేతి కర్రలు, చంక కర్రలు, వీల్ ఛైర్లు, చెవి వినికిడి యంత్రాలు, మూడు చక్రాల సైకిళ్లు, రోలో టేర్స్, ఎంఎస్ఐఈడి కిట్, స్మాట్ కేన్, అంధుల చేతి కర్ర, ఎల్బో క్రచ్చేస్, బాగైన కుష్టు వ్యాది గ్రస్తులకు లెప్రసీ కిట్, డైసీ ప్లేయర్, కృత్రిమ అవయవాల మొదలైన ఉపకరణాలు, సహాయ పరికరాలు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. దారిద్రరేఖ పరిమితికి లోబడిన ఆదాయం కలిగి ఉండాలని, వారి భౌతిక అవసరాలను బట్టి సహాయ ఉపకరణాల వినియోగం తప్పనిసరైన వారు, 40 శాతం వికలాంగత్వం కలిగిన దివ్యాంగులు అర్హులన్నారు. శిబిరానికి సదరం వైద్య ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, రెండు ఫోటోలు, దివ్యాంగులు తప్పనిసరిగా వారి ఫోన్ నంబర్ నమోదు చేయవలిసి ఉంటుందని తెలిపారు. అర్హత, అవసరం కలిగిన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 040-27891463, 7675882422 నెంబర్లను సంప్రదించాలని ఆమె కోరారు.

### జేకే ఓసీలో ఛండీయాగం పూజలు ప్రారంభం



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే ఓసీలో సింగరేణి కాలరీస్ సంస్థ అభివృద్ధి కొరకు సర్వయాజమాన్య సహిత కార్మిక కుటుంబాల రక్షణ కొరకు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న ఛండీయాగం పూజల్ని సోమవారం ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. సోమవారం నుంచి 14వ తేదీ వరకు ఛండీయాగంలో భాగంగా వివిధ రకాల పూజలు నిర్వహిస్తున్నామని మొదటి రోజు ఉదయం గణపతి పూజ, స్వస్తి పుణ్యవచనం, పంచాంగ వ్యప్రాసన, రక్షాబంధనం, అఖండ దీపారాధన, వాస్తు మండపారాధన, సాయంత్రం అగ్ని ప్రతిస్టాపనము, లక్ష్మీ గణపతి హోమం, నీరాజన మంత్ర పుష్పము మొదలైన పూజలను నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ఏరియా రక్షణాధికారి పంజాల శ్రీనివాసు, మేనేజర్ పూర్ణచందర్, శివప్రసాద్, శ్రీహరి, ఇతర అధికారులు, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు సుదర్శనం రంగనాథ్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### కారుణ్య నియామకాల కొరకు ముఖాముఖి



ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు ఏరియాలో సోమవారం కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఐదుగురు ఉద్యోగుల వారసులకు జీఎం కార్యాలయంలోని పర్సనల్ విభాగంలో ముఖాముఖిని డీజీఎం పర్సనల్ జీవీ మోహన్రావు నిర్వహించారు. ఇల్లెందు ఏరియా జేకే-5 ఓసీ, ఏరియా వర్క్ షాప్ నుంచి కార్యు నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఐదుగురు ఉద్యోగుల వారసులకు ఇంటర్వ్యూ నిర్వహించి అన్ని వివరాలు నమోదు చేసి, ఇంటర్వ్యూలు పూర్తి అయిన తర్వాత అందరినీ వైద్య పరీక్షల కొరకు పంపించి తర్వాత నియామక ఉత్తర్వులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లు, డీజీఎం (ఇఅండ్ఎం) నరసింహారావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి.శ్రీహరి, మేనేజ్మెంట్ ట్రైనీ సాయిస్వరూప్, సీనియర్ అసిస్టెంట్లు జి.రవి, ఎం.శ్రీనివాసులు, జె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### సింగరేణిలో వాల్మీకి జయంతి నిర్వహణ

వాల్మీకి జయంతి కార్యక్రమం సోమవారం ఇల్లెందు ఏరియాలోని జీఎం కార్యాలయంలో ఎస్వోటూజీఎం బండి వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రారంభించారు. సంస్కృత భాషలో ఆదికవి శ్రీరాముని చరిత్రను రసరమ్యంగా లిఖించి రామాయణాన్ని మనకు అందించిన మహర్షి వాల్మీకి అని కొనియాడారు.




### చేప పిల్లల పంపిణీ



గుండాల, అక్టోబరు 10 ప్రభాతవార్త : సోమవారం మండలంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం జరిగింది. మండలంలోని సమీకృత మత్స్య అభివృద్ధి పథకం క్రింద 35 నుండి 40 మిల్లీమీటర్లు ఉన్న చేప పిల్లలను 100 శాతం సప్సిడీపై 27 చెఋవులకుగాను 2,92,800 చేపపిల్లలను పంపిణీ చేసారు. మత్స్యశాఖ జిల్లా అధికారి బి వీరన్న, ఎంపిపి ముక్తి సత్యంలు మాట్లాడుతూ చేపపిల్లలను ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా పంపిణీ చేస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రామక్క, గుండాల, ముత్తాపురం సర్పంచ్లు కోరం సీతారాములు, పూనెం సమ్మయ్య, మోకాళ్ళ వీరస్వామి, మత్స్యశాఖ సిబ్బంది కృష్ణ, సూర్యప్రకాశ్, రాంబాబు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### చికిత్స కోసం ఆర్థిక సహాయం అందజేత

గుండాల, అక్టోబరు 10 ప్రభాతవార్త :



మండలంలోని జగ్గాయిగూడెం గ్రామానికి చెందిన వట్టం నరేశ్కు వైద్యనిమిత్తం ఆర్థిక సహాయాన్ని మండలంలోని వేపలగడ్డ గ్రామానికి చెందిన సివిల్ స్టూడెంట్ పాయం సుధాకర్ సోమవారం ఆర్థిక సహాయాన్ని అందజేసారు. ఇటీవల నిరుపేద కుటుంబానికి చెందిన నరేశ్కు లారీ యాక్సిడెంట్కాగా కాలు విరిగిపోవడంతో తన ఇంటికి వెళ్ళి ప్రమాదం జరిగిన విషయంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేసి తన సేవాగునాన్ని చాటుకున్నారు. ఆర్థిక సహాయం చేయడంపట్ల గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేసారు.

### కలెక్టర్కు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ ఛైర్మన్

ఇల్లెందు, ప్రభాతవార్త



ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మూడో ర్యాంకు సాధించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ను ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమీషనర్ అంకుషావలిలు కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

### ఘనంగా సుద్దాల హనుమంతు వర్థంతి

ఇల్లెందు, ప్రభాతవార్త : బాంచెన్ కాలు మొక్కుతా అన్న బంధుకులు పట్టంచిన పాటలకు ప్రాణం పోసిన సుద్దాల హనుమంతు 40వ వర్థంతిని సోమవారం ఇల్లెందులో భారత కమ్యూనిస్టు పార్టీ అనుబంధ తన్జీమ్-ఎ-ఇన్సాఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు అధ్యక్షుడు ఎండి నజీర్ అహ్మద్ తెలిపారు. పాటల, తూటాల యోధుడు సుద్దాల హనుమంతు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో జన్మించిన ఆయన చిన్న నాటి నుంచి పాటలు రాసి, వాటిని గడపగడపకు తట్టి లేపే నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరిచాయని తెలిపారు. సాయుద పోరాటంలో వారి పాత్ర చారిత్రాత్మకమైందని, నేటి తరం విద్యార్థులకు తెలిసే విధంగా పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.

## అడవిలో చెట్లు నరికిన గుర్తు తెలియని వ్యక్తులు
## - పోడు భూముల సర్వే నిలిపివేసిన అధికారులు



*అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 10, (ప్రభాతవార్త)*

మండల పరిధిలోని భాస్కరాపురం శివారులో సుమారు 3 ఎకరాలలో అడవిలో చెట్లను గుర్తు తెలియనివ్యక్తులు నరికివేశారనే సమాచారం మేరకు సోమవారం మండల అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. సమీప గ్రామస్తులను వివరాలు అడిగి తెలుసుకుని ఉన్నతాధికారులకు సమాచారమిచ్చారు. ఈ సందర్భంగా యఫ్.ఆర్.ఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ పోడుభూముల సర్వే చేస్తున్న సందర్భంగా తమకు కూడా పట్టాలు వస్తాయనే ఆశతో ఈ మూడు రోజుల వ్యవధిలో సుమారు 3 ఎకరాల అటవీ భూమిలో చెట్లు నరికారని, కాని 2005 కు ముందు నరికి,పోడు భూములను సాగు చేసుకుంటున్న వారికి మాత్రమే పట్టాలు వచ్చే అవకాశం ఉందని, ఇలా అత్యాశకు పోయి పోడు వ్యవసాయం పేరుతో అడవులను నాశనం చేయాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతంపెంట్లం పంచాయతీ పరిధిలో పోడు భూముల సర్వే నిలిపివేస్తున్నామని, చెట్లు నరికిన వారిపై కేసునమోదుచేసి అటవీచట్ట ప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. యఫ్.ఆర్.ఓ వెంట తహశీల్దార్ భద్రకాళి, యం.డి.ఓ.రేవతి, సిబ్బంది ఉన్నారు.

## తహశీల్దార్ కార్యాలయానికి తాళం



*అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 10, (ప్రభాతవార్త)*

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గత 77 రోజులుగా వి.ఆర్.ఏ లు చేస్తున్న సమ్మెకు ప్రభుత్వంస్పందించక పోవటంతో సోమవారం వి.ఆర్.ఏ ల సంఘ మండల అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో తహశీల్దార్కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కే.సి.ఆర్అసెంబ్లీ సాక్షిగా వి.ఆర్.ఏ లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ఇప్పటికే గత మూడు నెలలుగా జీతాలు లేక కుటుంబ పోషణ భారంగా మారి పస్తులు ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని, ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 56 మంది వి.ఆర్.ఏలు చనిపోయారని, తమ న్యాయమైన డిమాండ్లు 55 సంవత్సరాలు నిండిన వారికి వారసత్వ ఉద్యోగాలు,పెన్షన్ సౌకర్యం, అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలని, శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేస్తుంటేప్రభుత్వం పట్టించుకోక పోవటం దురదృష్టకరమని, ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె ఉధృతం చేస్తామనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్.ఏలు రాజయ్య, మోహన్, శ్రీకాంత్, మోతి, లాలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణస్థాయి క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయం



*గార్ల, అక్టోబర్10 (ప్రభాతవార్త):*

క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృడత్వాన్ని పెంచుతాయని, గ్రామీణ స్థాయిలో క్రీడానైపుణ్యాలను వెలికితీసేందుకు గ్రామాలలో క్రీడలను నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని తహశీల్దార్ ఇగతాని రాము అన్నారు. శ్రీవేటవె ంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని క్రీడాకారులను, కళాకారుల నైపుణ్యాన్ని వెలికితీయాలనే ఉద్దేశ్యంతో జాంకీరాజు మెమోరియల్ 31వ వార్షికోత్సవం సందర్భంగా బంజార యువజన సేవాసంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని మర్రిగూడెం శ్రీవెంకటేశ్వరస్వామి మినిస్టేడియంలో నాలుగు జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలను సంఘం వ్యవస్థాపకులు, రిటైర్డ్ రైల్వే ఉన్నతాధికారి, ఆలయ కమిటి మాజీచైర్మన్ భూక్య కస్నానాయక్, కమిటి సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్నాయక్,లతో కలిసి ముందుగా క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామస్థాయిలో నిర్వహించే క్రీడలను వినియోగించుకొని తమనైపుణ్యాన్ని వెలికితీయాలని వారు సూచించారు. క్రీడాపోటీలతో గ్రామాల, క్రీడాకారుల మధ్య స్నేహభావం, పెంపొందించుకోవాల్సిన క్రీడానైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రతియేటా క్రీడలను నిర్వహించడం, ప్రోత్సాహక బహుమతులు అంది చడం అభినందనీయమన్నారు. క్రీడా పోటీలలో నాలుగు జిల్లాలు మాను కోట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ జిల్లాలకు సంబంధించిన టీంల క్రీడాకారులు తలపడన ున్నారన్నారని సంఘం అధ్యక్షులు భూక ్యరాంసింగ్ తెలిపారు. అనంతరం తహశీల్దార్ రాము క్రీడాకారులతో కబడ్డీ ఆటాడి ప్రోత్సహించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్నాయక్, మాజీ ఎంపిపి లాల్నాయక్, సంఘం అధ్యక్షులు భూక్య రాంసింగ్, ఉపాధ్యక్షులు బాణోత్ చిరంజీవి, గేమ్స్ కార్యదర్శి భూక్య రమేష్, కార్యదర్శి మూడ్ జవహర్లాల్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మాళోత్ శాంతికుమార్, నిర్వాహకులు భూక్య.హరి, బి.మల్లిబాబు, చిరంజీవి, ప్రముఖులు బూడిద అరుణ్గౌడ్, భాను, ఇస్లావత్ రావుజీనాయక్, శేరిపురం సర్పంచ్ ధరావత్ సక్రు, తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు సూత్రపురాజు, పిఈటీలు, పిడిలు, క్రీడాకారులు, పాల్గొన్నారు.

# తొర్రూరు డివిజన్ ప్రాంత సమస్యలను పరిష్కరించాలి



*మహబూబాబాద్ నెట్వర్క్సెంటర్, అక్టోబర్ 10, (ప్రభాతవార్త):*

జిల్లాలోని నూతనంగా ఏర్పడిన తొర్రూరు డివిజన్ ప్రాంతాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఐక్యపోరాట వేదిక కన్వీనర్ తమ్మెర విశ్వేశ్వరరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో కలెక్టర్కు వివిధ సమస్యలపై నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొర్రూరు ప్రాంతంలో పేదలు, గిరిజన, దళితులు అత్యధికంగా ఉన్నారని, వైద్య సేవల కొరకు సుదూర ప్రాంతాలకు వెళ్ళాల్సిన అవసరం వస్తుందని, ప్రైవేట్ ఆసుపత్రులకు పోయి వైద్యం చేయించుకోవడం భారంగా మారుతు ందన్నారు. తొర్రూరులోనే 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించి అన్ని రకాల వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి రవి, బొల్లం అశోక్, ఆలకుంట్ల సాయిలు, రాజశేఖర్, శ్రీమన్నారాయణ, మహేందర్, లింగ్య, సుధాకర్, దయాకర్, యాకూబ్, పాల్గొన్నారు.

## వీఆర్ఏల అరెస్టు

*డోర్నకల్, అక్టోబర్ 10, (ప్రభాతవార్త):*

రెవెన్యూ శాఖలో గ్రామాలలో విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో తహశీల్దార్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయాన్ని నిర్బంధం చేసే క్రమంలో ఎస్సై రాజ్ కుమార్ పోలీస్ సిబ్బందితో అక్కడికి చేరుకొని వీఆర్ఏలకు నచ్చచెప్పే ప్రయత్నం చేసినప్పటికీ ఆందోళన చేయడంతో వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు.




## 24వ జాతీయ సభలను జయప్రదం చేయండి



*దమ్మపేట, అక్టోబర్ 10 (ప్రభాతవార్త):*

ఈ నెల 14వ తేదీ నుండి 18వ తేదీ వరకూ విజయవాడలో జరిగే సిపిఐ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కె షాబీర్ పాషా పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుందని, నిత్యావసర వస్తువులు ఆకాశాన్ని అంటుతున్నాయని, రైతులు ఆహో రామచంద్రా అంటున్నారని, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్పరం చేస్తున్నారని వీటిని కట్టడి చేయాలంటే కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని, ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. రాబోయే రాజ్యం కమ్యునిష్టు రాజ్యమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కరరావు, మండల కార్యదర్శి ఎస్కె దస్తగిరి, సంకుపాక ధర్మ, బత్తుల సాయి, దొంగ లక్ష్మీనారాయణ, రాపోలు శివన్నారాయణ, నల్ల ప్రసాద్, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపిన నాగమణి



*దమ్మపేట, అక్టోబర్ 10 (ప్రభాతవార్త):*

ఏఐసిసి అధ్యక్షుని ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం కల్పించినందుకు గాను టిపిసిసి అధ్యక్షుడు రేవంత్రెడ్డికి, సిఎల్పీ నేత భట్టి విక్రమార్కకు, జిల్లా అధ్యక్షుడు పోదెం వీరయ్యకు టిపిసిసి మెంబర్ సున్నం నాగమణి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దిశెట్టి సత్యప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సుమారు 20ఏళ్ళుగా తాను కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తున్నానని 2006లో దమ్మపేట మండల జెడ్పీటిసిగా పోటీచేసే అవకాశం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందన్నారు. దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా, ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శిగా, టిపిసిసి మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, టిపిసిసి మెంబర్గా పనిచేయడం జరిగిందన్నారు. అలాగే దమ్మపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా పనిచేసి ప్రస్తుతం ములకలపల్లి జెడ్పీటిసిగా పనిచేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో చీకటి శ్రీనివాసరావు, కందుల వెంకటేశ్వరావు, కూకలకుంట నాగబాబు, ఎండి జానీ, తిరుపతిరావు, చిట్టిబాబు, చిలకా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్షిప్లకు గడువు పొడిగింపు

*మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబర్ 10, (ప్రభాతవార్త):*

జిల్లా వ్యాప్తంగా మైనార్టీ విద్యార్థినీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం స్కాలర్షిప్ల దరఖాస్తు కొరకు గడువు పొడిగించినట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం నుండి సోమవారం ఒక ప్రకటన వెలువడింది. 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు పోస్టు మెట్రిక్ స్కాలర్షిప్లు, ఇంటర్ నుండి పీజీ వరకు మరియు మెరిట్ కం మీన్స్ (బిటెక్, మెడిసన్) స్కాలర్షిప్లు పొందుటకు ఈ నెల 15 వరకు పొడిగించినట్లు తెలిపారు. ఆసక్తి గల మైనార్టీ విద్యార్థినీ విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 10*

సింగరేణి మండల పరిధిలోని పాటిమీదగుంపు, బాజుమల్లాయిగూడెం, చీమలపాడు, నానునగర్ తండా, బోటితండా, గేటురేలకాయలపల్లిలలో 32 సిసి రోడ్లు సుమారు కోటి 23 లక్షల రూపాయలతో రహదారుల నిర్మాణపు పనులకు సోమవారం వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు నిర్వహించారు. పాటిమీదగుంపు గ్రామంలో రూ. 4లక్షల వ్యయంతో పూర్తి చేసిన సిసి రహదారి పనులను ఎంఎల్ఏ ప్రారంబించారు. బాజుమల్లాయిగూడెం, చీమలపాడులలో రూ. 9లక్షల వ్యయంతో ఏర్పాటుచేయనున్న సిసి పనులకు శంకుస్తాపన చేసారు. అదేవిధంగా 6 గ్రామాలలో చేపట్టనున్న కోటి 23 లక్షల వ్యయంతో నిర్మాణం చేయనున్న పనులలో రూ. 23లక్షలకు సంబందించిన పనులను ఆయన ప్రారంబించారు. గ్రామాలకు వచ్చిన ఎంఎల్ఏ ఏజెన్సీ ప్రాంత గిరిజనులు, ప్రజలు అడుగడుగునా





హారతులు పట్టి ఘనంగా స్వాగతం పలికారు. పాటిమీద గుంపులో పలువురు గిరిజన మహిళలు తమ భూములకు సంబందించి పట్టాలు రాలేదని ఎంఎల్ఏకు వివరించగా సంబంధిత రెవిన్యూ అదికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆర్ఐని ఆదేశించారు. ఇదే క్రమంలో ఆయా గ్రామాలలో ప్రజల వద్దకు వెళ్లి సమస్యల గురించి ఆరా తీసారు. ఆ పరిదిలో పరిష్కారమయ్యే సమస్యలను తక్షణమే అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో జడ్పిటిసి వాంకుడోగు జగన్, ఎంపిపి మాలోతు శకుంతల కిషోర్, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, మాజీ ఆత్మ కమిటి చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సంత చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు, మహిళా ఉపాధ్యక్షురాలు పప్పుల నిర్మల, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు భూక్యా రంగారావు, మండల ఎంపిటిసిల సంఘ అధ్యక్షులు దారావత్ పాండ్యానాయక్, ఎంపిటిసి శంకర్, నాయకులు అడ్డగోడ అయిలయ్య, బత్తుల శ్రీనివాసరావు, దేగల ఉపేందర్, సర్పంచ్‌లు మాలోతు కిషోర్, శంకర్, కోటమ్మ, రాంజీ, సక్రునాయక్, నాయకులు అడపా పుల్లారావు, డి కృష్ణారెడ్డి, హనీఫ్, రాంకిషోర్‌నాయక్, తొగర శ్రీను, అధికారులు డిఇ వెంకటరెడ్డి, ఎంపిడివో చంద్రశేఖర్, బానోతు కోటి పాల్గొన్నారు.

# గేటురేలకాయపల్లి పంచాయతీకి ఎమ్మెల్యే వరాలు

*-రూ. 25లక్షలతో రహదారుల పనులు-పల్లె దవాఖానా ఏర్పాటుకు హామీ-నూతన పంచాయతీ కార్యాలయానికి కృషి*

*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 10*

తెలంగాణ రాష్ట్రంలో ప్రబుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు నేడు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలుపుతూ ఏజెన్సీ పంచాయతీ అయిన గేటురేలకాయలపల్లి అభివృద్ధికి నిదులు కేటాయిస్తున్నట్లు వైరా ఎంఎల్ఏ లావుడ్యా రాములునాయక్ అన్నారు. సింగరేణి మండలం గేటురేలకాయలపల్లిలో సోమవారం ఏర్పాటుచేసిన సభలో సర్పంచ్ సక్రునాయక్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రేలకాయలపల్లి పంచాయతీ అభివృద్ధికి రూ. 25లక్షల వ్యయంతో రహదారుల ఏర్పాటుకు నిదులు కేటాయించనున్నట్లు చెప్పారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో ప్రజలకు వైద్యసౌకర్యం కల్పించే క్రమంలో పల్లె దవాఖానా ఏర్పాటుతోపాటు రంగురాళ్లబోడులో డబుల్ బెడ్



రూం ఇళ్ల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులు తన దృష్టిక వచ్చాయని తప్పనిసరిగా వాటి పరిష్కారం చేస్తానని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ నాయకత్వంలో కోట్లాది రూపాయల వ్యయంతో ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. కల్యాణలక్ష్మి షాదీముబారక్ పథకాలను అమలుచేస్తూ అన్ని వర్గాల ప్రజలకు ఆర్దిక సహాయాన్ని అందజేస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి కోసం తండాలను పంచాయతీలుగా మార్చి లక్షలాది రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు పూర్తిచేసినట్లు చెప్పారు. నేడు తెలంగాణలో అన్ని పంచాయతీలకు ట్రాక్టర్ల ఏర్పాటుతోపాటు విద్యుత్, తాగునీటి సమస్య, ఇతర పనులను పూర్తిచేసినట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించే క్రమంలో పంచాయతీల ద్వారా తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో శానిటేషన్ , వైద్యశిబిరాలు నిర్వహించటం వల్ల అనేక మంది ప్రజలకు ఉపయోగపడిందన్నారు. సమస్యలను పరిష్కరంచే క్రమంలోనే తాము ప్రజాసేవకులుగా పనిచేస్తున్నామని మరోమారు తెరాస ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ,

# జాతరకు పెరిగిన ఆదాయం-గతం కంటె రూ. 8లక్షలకు పైగా రాబడి

*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 10*

దసరా పర్వదినాన ప్రారంభమైన కోటమైసమ్మ జాతర సందర్భంగా ప్రస్తుత ఏడాది ఆలయ ఆదాయం సుమారు రూ. 8లక్షలకు పైగా గత ఏడాది కంటే అధికంగా వచ్చింది. సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామంలో గల కోటమైసమ్మ తల్లి దేవాలయంలో ప్రతి ఏడాది దసరా రోజున ప్రారంభమైన 5 రోజుల పాటు నిర్విరామంగా జాతర కొనసాగింది. గత వారం రోజులుగా వర్షాలు కురుస్తున్నా బారీ సంఖ్యలో భక్తులు జాతరకు హాజరై తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో హుండీల లెక్కి ంపు దేవాదాయ



శాఖ ఇన్స పెక్టర్ రెంటాల సమత, ఆలయ చైర్మన్ పర్సా పట్టాభిరామారావు, కార్యనిర్వహణాధికారి వేణుగోపాలాచారి, సర్పంచ్ బానోతు బన్సీలాల్ ఆధ్వర్యంలో ఆలయంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. వేలంపాటలతోపాటు హుండీ ఇతర ఆదాయాలు రూ. 26లక్షల 38వేల 749లు లబించినట్లు వెల్లడించారు. గత ఏడాది రూ. 17లక్షల 98వేల 041 ఆదాయం లభించింది. ఈ ఏడాది రూ. 8లక్షల 40వేల 708లు పెరిగినట్లు ఆలయ చైర్మన్ పర్సా పట్టాభిరామారావు తెలిపారు. జాతర సందర్భంగా ఎలాంటి ఘటనలు జరగకుండా భారీ బందోబస్తు నిర్వహించిన పోలీసు అధికారులతో పాటు సిబ్బంది, వైద్యబృందానికి, విద్యుత్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మూడు జ్యోతి చౌహాన్, సిబ్బంది పర్సా సాయికుమార్, మూడు మోహన్, గణితి నారాయణ పాల్గొన్నారు.

# చేనేత హస్త కళా ప్రదర్శన-ఎగ్జిబిషన్‌కు మంచి స్పందన

*వైరా, అక్టోబర్10, ప్రభాతవార్త:*

వైరా ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర కళా ప్రదర్శనకు మహిళల నుండి మంచి స్పందన వస్తుందని మేనేజర్ గౌతమ్‌కుమార్ తెలిపారు. దీపావళి పండుగ పురస్కరించుకొని 13వ తారీఖు వరకు ప్రతిరోజు ఉదయం 9గంటల నుండి రాత్రి 9గంటల వరకు అమ్మకాలు ఉంటాయని తెలిపారు. ఇంకా మూడు రోజులు మాత్రమే అమ్మకాలు ఉంటాయని తెలిపారు. హస్త కళా ప్రదర్శన అమ్మకాల్లో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బెంగాలీ కాటన్ చీరలు గుజరాత్ సారీస్, కాటన్ సారీస్, మంగళగిరి డ్రెస్ మెటీరియల్స్, కరీంనగర్ టవల్స్, లుంగీలు, రాజస్థాన్ బెడ్ దివాన్ సెట్స్, సోఫా కవర్స్, ఖాది షర్ట్స్, ఆర్టిఫిషియల్ జ్యూయలరి, హైదరాబాద్ ముత్యాలు, లేడీస్ టాప్స్, లెగ్గింగ్స్, జ్యూట్ బాక్స్, కాటన్ షర్ట్‌లు, నైట్ పాయింట్స్, నైటీలు, అన్ని రకాల పుస్తకాలు,



చిల్డ్రన్స్ టాయ్స్, సారంగాపూర్ ఫుడ్ ఐటమ్స్, వన్ గ్రామ్ గోల్డ్ జైపూర్ టాప్స్ మిడ్డీస్, కిచెన్ వేర్ ఇమిటేషన్, జ్యూయలరీ ఐటమ్స్ ఉంటాయని మేనేజర్ గౌతమ్‌కుమార్ తెలిపారు. ఉత్పత్తి ధరలకే అమ్మకాలు ఉంటాయని తెలిపారు.




## తహశీల్దారు కార్యాలయాన్ని ముట్టడించిన విఆర్ఎలు

*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 10*



కారేపల్లి తాహశీల్దార్ కారా ్యలయాన్ని సోమవారం విఆర్ఎలు ముట్టడించారు. గత 78 రోజులుగా రిలే నిరాహారదీక్షలు చేస్తున్నా తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. విఆర్ఎల సంఘ జిల్లా నాయకులు బాలరాజు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తా మన్న హామీలనే పరిగణనలోకి తీసుకుని సమ్మె చేస్తున్నామన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకుండా ఆందోళన మరింత ఉధృతం చేస్తామని చెప్పారు.

## మణుగూరు ఎక్స్‌ప్రెస్‌రైలుకు కారేపల్లిలో హాల్టింగ్ ఇవ్వాలి



*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 10*

సికిందరాబాద్-మణుగూరు మద్య నడిచే ఎక్స్‌ప్రెస్ రైలుకు కారేపల్లి రైల్వే స్టేషన్‌లో హాల్టింగ్ ఇవ్వాలని మండల తెరాస నాయకులు బత్తుల శ్రీనివాసరావు ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావును సోమవారం కలిసి వినతిపత్రం అందజేసారు. మణుగూరు నుండి సికిందరాబాద్ వెళ్లేపుడు ఈ రైలుకు కారేపల్లి స్టేషన్‌లో హాల్టింగ్ ఇవ్వగా సికిందరాబాద్ నుండి మణుగూరు వచ్చేప్పుడు కారేపల్లిలో హాల్టింగ్ ఇవ్వలేదు. దీంతో ప్రజలు ,ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారని సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్‌రెడ్డితోపాటు పలువురు రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదు. కారేపల్లి స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ ఆపాలని, ఈ విషయమై ఎంపి దృష్టికి తీసుకెళ్లగా సమస్యను త్వరలో పరిష్కరించాలని హామీ ఇచ్చారు. మాణిక్యారం ఎంపిటిసి పార్వతి అచ్చయ్య, కల్యాణపు శ్రీనివా సరావులు అభివృద్ధి సంక్షేమ పథకాలపై చర్చించారు.

## పోడు సర్వేతో పేదలకు న్యాయం జరగాలి



*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 10*

ఏజెన్సీలో 70 ఏళ్లుగా పోడు సాగుచేసుకుంటున్న సాగుదారులందరికీ నా ్యయం జరగాలని ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు అధికారులను కోరారు. సోమవారం కారేపల్లి ఫారెస్ట్ రేంజ్ ఊటుకూరు బీట్ పరిధిలో ఎర్రబోడు ప్రాంతంలో అధికారులు నిర్వహిస్తున్న పోడు సాగుబూముల సర్వేను ఆదివాసీ ప్రతినిది బృందం పరిశీలించింది. ఎర్రబోడు సర్పంచ్ సత్యనారాయణ ఫారెస్ట అధికారులకు వర్షాకాలం కావటంతో రైతులు పంటలు వేసుకున్న కారణంగా సర్వే చేయడం ఇబ్బందిగా ఉంటుందన్నారు. గత దశాబ్దాలుగా రైతులు పంటలు పండిస్తున్నారని కొంతమంది రైతులకు ఇప్పటికే రైతుబంధు రాలేదన్నారు. బీట్ పరిధిలోని సాగుచేసుకుంటున్న పేదలు కొత్తగా పోడుజోలికి వెళ్లరని, ప్రస్తుతం సాగుచేసుకుంటున్న భూములను సర్వే చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు వజ్జా రామారావు, ఈసాల నాగేశ్వరరావు, ఆదివాసి గిరిజన సంఘ నాయకులు కరపతి సీతారాములు, పూనెం బాబు, వీరస్వామి పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే సంస్థ ధ్యేయం

## సింగరేణి డైరెక్టర్ చంద్రశేఖర్

<u>సత్తుపల్లి,అక్టోబర్ 10, ప్రభాతవార్త:</u> సింగరేణి సంస్థలో పనిచేస్తున్నటువంటి కార్మికుల సంక్షేమం కోసం యాజమాన్యం ఎల్లవేళలా కృషి చేస్తుందని సింగరేణి డైరెక్టర్ ఎస్. చంద్రశేఖర్ (ఆపరేషన్ అండ్ ఫా) , కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్‌లు అన్నారు. సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో పనిచేస్తున్న కార్మికులకోసం నూతనంగా అయ్యగారి పేటలో నిర్మించిన వీవీ నర్సింహారావు కాలనీని సింగరేణి డైరెక్టర్ ఎస్. చంద్రశేఖర్‌తో పాటు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్‌లు సందర్శించి పరిశీలించారు. అధునాతన హంగులతో నిర్మించిన ఎంసీ క్వార్టర్స్‌ను వారు పరిశీలించి కార్మికులతో ముచ్చటించారు. దాదాపు 250 మంది



కుటుంబాలకు పైగా నివాసం ఉండే విధంగా సింగరేణి సంస్థ నిర్మించింది. ఇప్పటికే 75 శాతం వరకు కార్మికులు నివాసం ఉంటున్నారు. క్వార్టర్స్ నిర్మాణాల తీరు కూడా బావుందని కార్మికుల కుటుంబాల వారు సింగరేణి డైరెక్టర్ చంద్రశేఖర్, జీఎం రమేష్‌లకు తెలియజేస్తూ సంతృప్తి వ్యక్తం చేశారు. సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులను యాజమాన్యం కంటికి రెప్పలాచూసుకుంటుందని, సంస్థకు వచ్చినటువంటి లాభాలలో కూడా కార్మికులకు 30 శాతం ప్రకటించిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. అలాగే సంస్థలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు అందరూ సమిష్టిగా పనిచేసి కంపెనీ నిర్దేశించిన బొగ్గు టార్గెట్‌ను సకాలంలో సాధించే విధంగా కృషి చేయాలని డైరెక్టర్ చంద్రశేఖర్, జీఎం రమేష్‌లు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేవీఆర్ ఓసీ ప్రాజెక్టు అధికారి ఎస్. వెంకటాచారి, కిష్టారం పీవో ఎంవీ. నర్సింహారావు, ఏజీఎం సివిల్ సూర్యనారాయణ, ఎస్ఇ (సివిల్ ) మదీనా పాషా, జేఇ సివిల్ టీవి. రావు. జీఎం కమిటీ మెంబర్ చెన్నకేశ్వరరావు, వెల్ఫేర్ అధికారి దేవదాసు తదతరులు పాల్గొన్నారు.

# గిరిజన బెటాలియన్‌ను తనిఖీ చేసిన డీఐజీ

<u>సత్తుపల్లి,అక్టోబర్ 10, ప్రభాతవార్త:</u> సత్తుపల్లి మండలం, బి గంగారంలోని 15వ గిరిజన బెటాలియన్‌ను సోమవారం తెలంగాణ రాష్ట్ర బెటాలియన్ డీఐజీ సిద్దిక్యూయి సందర్శించారు. బెటాలియన్‌లో పరిపాలనా కార్యలయం వివిధ రికార్డులను ఆయన పరిశీలించి సిబ్బందితో ముచ్చటించారు. డీఐజీ సిద్దిక్యూయిని సాదర పూర్వకంగా బెటాలియన్ కమాండెంట్ సయ్యద్ జమీల్ పాషా పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. వీరితో పాటు బెటాలియన్ అధనపు కమాండెంట్ ఎ. అంజయ్య, సహాయ దళాధిపతులు ఎం. ఉదయ్ భాస్కర్‌రావు, ఆర్.



నాగేశ్వరరావు, ఎం. శ్రీనివసరావులు కలవడం జరిగింది.

# ఆస్పత్రిలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు విడుదల చేయాలి

<u>సత్తుపల్లి,అక్టోబర్ 10, ప్రభాతవార్త:</u> ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని ఐఎఫ్ టియూ అనుబంధ ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి కాంట్రాక్ట్ వర్కర్స్ ఔట్ సోర్సింగ్ కార్మికుల యూనియన్ జిల్లా నాయకులు శరత్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. కార్మికులతో గత 3 నెలల నుంచి పనులు చేయించుకుంటూ వేతనాలు ఇవ్వడం లేదని, సాయి సెక్యూరిటీ కాంట్రాక్ట్



ఆధ్వర్యంలో గత 5 సంవత్సరాల నుంచి 8 మంది కార్మికులకు పీఎఫ్‌లు ఇవ్వకుండా నెలకు రూ. 1000 కట్ చేయడం జరిగిందని, అగ్రిమెంట్ పూర్తయినా కూడా కార్మికులకు వేతనాలు, పీఎఫ్‌లు ఇవ్వకుండా సాయి సెక్యూరిటీ కాంట్రాక్టర్ వెళ్లి పోవడంతో కార్మికులు అనేక ఇబ్బందులు పడుతన్నారని శరత్ ఆధ్వర్యంలో పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని ఆస్పత్రి సూపరిండెంట్ వెంకటేశ్వరరావుకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్మికులు రవి, జమలమ్మ, సత్యనారాయణ, కృష్ణవేణి, రాములమ్మ, వెంకాయమ్మ, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## పోడుభూముల సమస్యను

# తెలంగాణ సర్కార్ తక్షణమే పరిష్కరించాలి

<u>కామేపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:</u> పోడుభూముల సమస్యను తెలంగాణ సర్కార్ తక్షణమే పరిష్కరించాలని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఇన్‌చార్జీ రంజిత్‌నాయక్, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు అజ్మీరా సుశీలబాయిలు డిమాండ్ చేశారు. గిరిజనులను ఆదుకుని చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు. కామేపల్లి లో నంగారా బేరి లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వారు హాజరై ప్రసంగిస్తూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన పథకాలు గిరిజన బిడ్డలకు సకాలంలో అందే విధంగా ఎల్‌హెచ్‌పిఎస్ శ్రేణులు కృషి చేయాలని కోరారు. గిరిజనులు ఎదుర్కొంటున్న పోడు భూముల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు సరైన న్యాయం చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజనులను ఏకం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి గిరిజనులకు న్యాయం జరిగే వరకు లంబాడీ హక్కుల పోరాట సమితి ఉద్యమిస్తుందని హెచ్చరించారు.




సమావేశంలో సంఘ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షుడిగా భూక్యా రాజేష్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శిగా నునావత్ తులసి రామ్‌నాయక్, సింగరేణి (కారేపల్లి) మండల ఉపాధ్యక్షుడిగా మూడు రమేష్‌నాయక్, మండల మహిళా విభాగం జనరల్ సెక్రటరీగా బానోత్ అమ్మిబాయిలు నియమితులైయ్యారు. వారికి వారు నియామకపు పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో జి. రమేష్‌నాయక్, జి. ప్రసాద్‌నాయక్, జి. విజయబాయి, జిల్లా మహిళా అధ్యక్షురాలు అనితబాయి, శివ శంకర్‌నాయక్, పవన్‌నాయక్, విజయభాయ్, జి. తార, నవీన్ తదితరులు పాల్గొన్నారు.




# సీపీఐ జాతీయ మహాసభలు జయప్రదం చేయండి



<u>కల్లూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త</u>

భారత కమ్యూనిస్టు పార్టీ 24వ జాతీయ మహాసభలు ఈ నెల 14వ తేదీ నుండి 18వ తేదీ వరకు విజయవాడలో జరుగుతున్నాయని, 14వ తేదీ జరిగే బహిరంగ సభకు ప్రజలు వేలాదిగా తరలిరావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు. కల్లూరులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది బహిరంగ సభకు హాజరవుతున్నారని, ఈ మహాసభల్లో 20 దేశాల కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులు పాల్గొంటారని, ఈ మహాసభలను జయప్రదం చేసేందుకు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, గత 20 రోజులుగా నిరంతరం శ్రమిస్తున్నారని, ఈ మహాసభల్లో 29 రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొంటారని దండు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, సీపీఐ మండల కార్యదర్శి దామాల దయాకర్‌రావు, పోడు భూముల పోరాట కమిటి సత్తుపల్లి మండల నాయకులు మడకం చలపతిరావు, కార్యదర్శి భద్ర, ఉపాధ్యక్షుడు కొమరం భీమ్, కొమరం రాజు, దేవా, ముఖేష్, దేవా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల్లో చేప పిల్లలు విడుదల



<u>కల్లూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త</u>

కల్లూరులో సోమవారం మూడు చెరువులలో చేప పిల్లలను విడుదల చేశారు. పెద్ద చెరువు, సంగారెడ్డి చెరువు, నాగుల చెరువులలో రూ. 7.34 లక్షలు విలువచేసే 6.28 లక్షల చేప పిల్లలను చెరువులలో చేప పిల్లలు విడుదల చేశారు. జిల్లా మత్స్యశాఖ అధికారి ఆంజనేయులు మాట్లాడుతూ మత్స్యశాఖ సొసైటి సభ్యులు వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి పొందాలని సభ్యులను కోరారు. గత ఐదు సంవత్సరాల నుంచి పూర్తి స్థాయి సబ్సిడీపై సభ్యులకు చేప పిల్లలను ఉచితంగా అందిస్తుందని, వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ద్విచక్ర వాహనంలో పలురకాల వసతులు సదుపాయాలు కలిగిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, ఎంపిడిఓ మహాలక్ష్మి, వైరా ఎఫ్.డి.ఓ. బి. బుజ్జి బాబు, కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె. ఇస్మాయిల్, కమ్లి, మండల రైతు సమన్వయ సమితి సభ్యులు లక్కినేని రఘు, కల్లూరు మత్స్యశాఖ సొసైటి చైర్మన్ వెంకటేశ్వర్లు, ఎన్ఎస్‌పి అధికారులు రాజారత్నం, వెంకటేశ్వర్లు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ పోడు భూముల పట్టాలివ్వాలి

<u>పెనుబల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త</u>

మండల పరిధిలోని ఉప్పలచెలక గ్రామంలో ఎంతో మంది పేద ప్రజలు పోడు భూములు సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని వారందరికీ ప్రభుత్వం సర్వే చేసి పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెమట విశ్వనాథం డిమాండ్ చేశారు. సోమవారం ఉప్పలచెలకలో పోడు సాగుచేసుకుంటున్న రైతులు, ఫారెస్ట్ అధికారులతో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కూడా పోడులో సాగు చేసుకుంటున్న ఎస్టీ, ఎస్సీ, బీసీలు, పోడు సాగు చేసుకుంటున్నారని వారందరికీ పోడు భూముల హక్కు పత్రాలు ఇచ్చి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు జొన్నలగడ్డ రమణయ్య, కుంజా రాములు, ఫారెస్ట్ సిబ్బంది, సెక్రటరి తదితరులు పాల్గొన్నారు.

# పోరాటయోధుడు భద్రయ్యకు ప్రముఖుల ఘన నివాళి

**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త**

సీపీఎం సీనియర్ నాయకుడు స్వాతంత్ర్య సమరయోధుడు సాయుధ తెలంగాణ సాయుధపోరాటయోధడు పప్పుల భద్రయ్య (85) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల ఖమ్మం నగరంలోని కిమ్స్ హాస్పిటల్‌లో చేరి వైద్యం పొందుతున్నాడు. ఈ క్రమంలో భద్రయ్య వయస్సు (95) సంవత్సరాలు ఉండడంతో కిమ్స్ హాస్పిటల్ వైద్యులు ఎంత అన్నావ్ ఎంతో ప్రయత్నించిన ఆయన వయస్సు రీత్యా వైద్యానికి సహకరించకపోవడంతో సుమారు వారం రోజులు మృత్యువుతో పోరాడి సోమవారం తెల్లవారుజామున చివరి శ్వాస విడిచాడు. భద్రయ్య భౌతికాయానినన సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నానాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు బండి రమేష్ భద్రయ్య ఆశయాలు కొనసాగిస్తామని నినాదాలు ఇచ్చారు. అనంతరం నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ.... పోరాటాల చరిత్ర కలిగిన పిండిప్రోలు గ్రామంలోని పప్పుల జమాలయ తిరుపయ్య దంపతులకు ఏడుగురు సంతానం కాగా వారిలో భద్రయ్య రెండో కుమారుడు భద్రయ్య తిరుపయ్యతో వివాహం జరగగా భద్రయ్య తిరుపమ్మ దంపతులకు ఐదుగురు సంతానం కలరు. దానిలో పెద్ద కుమారుడు సీనియర్ పాత్రికేయులు పప్పుల శ్రీను కాగాచిన్న





కుమారుడు పీపీఎం గ్రామ శాఖ అద్యక్షుడు పప్పుల ఉపేందర్ ముగ్గురు కూతుళ్ళు ఉన్నారు. పప్పుల భద్రయ్య చిన్నతనంలోనే కమ్యూనిస్టు బావాలకు అకర్షితుడై స్వాతంత్ర్య ఉద్యమంలో తెలంగాణ సాయుధపోరాటంలో రజాకార్లకు వ్యతిరేకంగా వీరోచితంగా ఎన్నో నిర్బందాలను ఎదుర్కొని రజాకారుల చేతిలో చిత్రహింసలకు గురై జైలు జీవితం గడిపే వ్యక్తి భద్రయ్య కమ్యూనిస్టు బావాలకు ఆకర్షితుడైయ్యాడు. భద్రయ్యకు భార్య తిరుపతమ్మ వెన్నంటే ఉండి ఆయన అడుగులో అడుగేసి తుది శ్వాస వరకు కమ్యూనిస్టు పార్టీలో ఉన్నారు. పప్పుల భద్రయ్య భౌతికాయాన్నికి నివాళులర్పించిన వారిలో సీపీఎం సీనియర్ నాయకులు దొండేటి ఆనందరావు, పద్మనాభల సుధాకర్, స్వాతంత్ర్య సమరయోధుడు రామయ్య,ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్, ఎంపీడీవో జయరాంనాయక్, ఎంపీవో రాజేశ్వరి,ఎపీవో నర్సింహారావు, సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, అంగిరేకుల నర్సయ్య, కాంపాటి బాబురావు, యుటీఎఫ్ జిల్లా నాయకులు దొండేటి శ్రీనివాస్‌రావు, సర్పంచులు ఎర్రగడ్డ సర్పంచ్ గడ్డికొప్పుల రాజు, జోగులపాడు సర్పంచి నల్లబెల్లి లింగన్న, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, సామ శ్రీనివాసరెడ్డి, న్యూడెమొక్రసీ మండల కార్యదర్శి కమ్మకోమటి నాగేశ్వరరావు, పీడీఎస్‌యు రాష్ట్ర నాయకులు అశోక్,కాంగ్రెస్ జిల్లా నాయకులు ఉన్నంరాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు చామకూరి శ్రీనివాస్, బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జీ ఎన్నిబోయిన రమేష్, కొలిచలం శ్రీనివాస్, ఆలేటి రాములు, సీపీఎం మహిళా జిల్లా నాయకురాలు మాచర్ల పద్మ, రామనబోయిన రవి, చల్ల వెంకటేశ్వర్లు, పిట్టల పాపారావు తదితరులు నివాళులర్పించారు. అనంతరం భద్రయ్య అంతిమయాత్రలో వందలాది మంది వివిధ పార్టీ నాయకులు సీపీఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పీరల చావిడి నిర్మాణానికి ఎమ్మెల్యే కందాళ రూ.2లక్షలు విరాళం

**నేలకొండపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

కొరట్లగూడెం గ్రామం నందు నూతనంగా నిర్మించనున్న పీర్ల చావిడి నిర్మాణానికి శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి రూ. 2లక్షలు విరాళంను సోమవారం కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో ముస్లీమ్ పెద్దలకు అందచేసారు. గత కొద్ది రోజుల క్రితం గ్రామానికి చెందిన ముస్లీమ్ మైనార్టీ కమిటి, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉపేందరరెడ్డిని మర్యాద పూర్వకంగా కల్సి పీర్ల చావిడి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయాలని కోరినట్లు కమిటి భాద్యులు షేక్.లాల్‌పాషా



తెలిపారు. తాము అడిగిందే తడవుగా రూ. 2లక్షలు ఆర్థిక సహాయంను ఉపేందరరెడ్డి అందచేసారని ఆయన చెప్పారు. కుల, మయత, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరిని అన్ని రకాలుగా ఆదుకుంటున్న శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి ఔదార్యం పట్ల ముస్లీమ్ మైనార్టీ కమిటి సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ఉపేందరరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్‌ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, స్థానిక పిఏసిఎస్ చైర్మన్ కోటి సైదారెడ్డి, కొరట్లగూడెం గ్రామ టిఆర్‌ఎస్ కమిటి అధ్యక్షుడు మంకెనపల్లి రాము, మాజీ గ్రామ సర్పంచ్ దేగల మమత, గ్రామ టిఆర్‌ఎస్ నాయకులు దేగల నర్సింహారావు, బచ్చలకూరి శ్రీనివాసరావు, మంకెనపల్లి ధనకోటి, గుండా రామ్మూర్తి, ముస్లీమ్ మైనార్టీ కమిటి సభ్యులు షేక్.యాకూబ్, షేక్.జాకీర్, షేక్.ఖాజామియా, షేక్.మీరాసాహెబ్, షేక్.లాల్‌పాషా పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపి వద్దిరాజు

**నేలకొండపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

ఇటీవల గువ్వలగూడెం గ్రామంలో మృతి చెందిన శాఖమూరి దుర్గాప్రసాదు మృతిని పురస్కరించుకుని సోమవారం రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర మృతుడు దుర్గాప్రసాదు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతకు ముందు మృతుడు శాఖమూరి దుర్గాప్రసాదు చిత్రపటంకు ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు.



మృతుడు దుర్గాప్రసాదు సోదరుడు ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్‌ను ఆయన పరామర్శించారు. మృతుడు దుర్గాప్రసాదు కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాడ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో గువ్వలగూడెం గ్రామ సర్పంచ్ వంగూరి వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ కందుల వెంకటేశ్వర్లు, ఎంపిటిసి మెంబర్ వంగూరి ఉష, గ్రామ టిఆర్‌ఎస్ శాఖ అధ్యక్షుడు లిక్కి వీరబాబు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ములాయంసింగ్ మరణం బలహీన వర్గాలకు తీరని లోటు

**కామేపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

అగ్రవర్ణాల ఆదిపత్యాన్ని ప్రశ్నించి దళిత, బడుగు, బలహీన వర్గాలను ఏకం చేసి ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి 3సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసి, 9సార్లు ఎమ్మెల్యేగా, 7సార్లు ఎంపీగా గెలిచి కేంద్ర మంత్రిగా పనిచేసిన ములాయంసింగ్ యాదవ్ మృతితో భారత రాజకీయాలను ప్రభావితం చేసిన ఒక మహాశక్తి నేలకొరిగిందని, దేశ దళిత, బడగు, బలహీన వర్గాలకు తీరని లోటని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.తీవ్ర అస్వస్థకు గురై ములాయంసింగ్ యాదవ్ మరణించడంతో కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో సోమవారం ములాయంసింగ్ యాదవ్ చిత్రప టానికి మేకల మల్లిబాబు యాదవ్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కేవలం 3శాతం ఉన్న అగ్రవర్ణాలు వారు ముఖ్యమంత్రిగా పని చేసి దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేనంతగా మిగతా కులాల్ని చిన్నచూపు చూస్తున్న తరుణంలో మామూలు బడిపంతులుగా ఉన్న ములాయంసింగ్ యాదవ్ దళిత, బడుగు, బలహీనవర్గాలని ఏకం చేసి అగ్రవర్ణాలకు ఆనాటి భారత రాజకీయ ఉద్దండులకు వ్యతిరేకంగా పెద్ద పోరాటమే చేసి సొంతంగా పార్టీని పెట్టి తన సత్తా చాటి ఎంతోమంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను ప్రజా ప్రతినిధులుగా తీర్చిదిద్ది, దేశానికి ఆదర్శప్రాయంగా నిలిచిపోయారని, వారి మరణం వలన భారతదేశం ఒక పెద్ద దిక్కును కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సంతాప కార్యక్రమంలో మత్స్యశాఖ సహాకార సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, యాదవ సంఘం నాయకులు చింతల పెద్ద వెంకయ్య, అరిపిన్ని అశోక్, మైనార్టీ మండల నాయకులు, షేక్ రబ్బాని పాషా, గౌడ సంఘం నాయకులు పల్లె వెంకట్‌రాములు, వడ్డెర సంఘం నాయకులు చల్ల నాగేశ్వరరావు, గుగులోత్ కిషన్, బాదావత్ నాగరాజు, చిన్న వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




## తహసీల్దార్ కార్యాలయం దిగ్బంధం



**నేలకొండపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

తమ న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని గత 78 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న విఆర్‌ఏల ఆంధోళనను రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోక పోవడంతో విఆర్‌ఏల రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపు మేరకు విఆర్‌ఏల జాయింట్ యాక్షన్ మండల కమిటి ఆధ్వర్యంలో విఆర్‌ఏలు సోమవారం తహసీల్దార్ కార్యాలయంను దిగ్బందం చేసారు. కార్యాలయం తలుపులను వారు మూసి వేసి ఆంధోళన చేసారు. విఆర్‌ఏల పేస్కేల్ అమలు చేయాలని, అర్హత కల్గిన విఆర్‌ఏలకు పదోన్నతి ఇవ్వాలని, 55 ఏళ్ళు పైబడిన విఆర్‌ఏల వారసులకు ఉద్యోగం ఇస్తూ రిటైర్‌మెంట్ బెలిఫిట్స్ కల్పించాలని నినాదాలు చేస్తూ డిమాండ్ చేసారు. ఈ నిరవధిక సమ్మెలో విఆర్‌ఏల జాయింట్ యాక్షన్ కమిటి జిల్లా ఉపాధ్యక్షుడు దేశబోయిన నాగుల్‌మీర, మండల కమిటి అధ్యక్షుడు పసుపు లేటి సైదులు, నాయకులు సోందు, నరేష్, పద్మ, ఆదినారా యణ, కే.పుల్లయ్య, ఎం.సంతోష్‌కుమార్, కే.గురుస్వామి, శ్రీనివాసరావు, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన యుగంధర్



**నేలకొండపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

ఇటీవల రాయగూడెం గ్రామ మాజీ ఎంపిటిసి సూరేపల్లి రామారావు పితృవియోగంకు గురైనారు. రామారావు తండ్రిగారైన వెంకయ్య అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడు దశదిన కార్యక్రమంలో సోమవారం మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ వెంకయ్య చిత్రపటంకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాల్డా చైర్మన్ కొర్లకుంట నాగేశ్వరరావు, ఏఎంసి మాజీ చైర్మన్ యెనికె జానకిరామయ్య, ఎంపిపి వైస్‌చైర్మన్ పతానం నాగేశ్వరరావు, మండల టిఆర్‌ఎస్ నాయకులు కొమ్మూరి నరేష్, వాకదాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కరించాలని ఎంపిడివోకు వినతి



**నేలకొండపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

గువ్వలగూడెం గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం సీనియర్ నాయకుడు, ప్రజా నాట్యమండలి జిల్లా నాయకుడు నూతలపాటి అప్పారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సోమవారం నూతలపాటి అప్పారావు ఆధ్వర్యంలో గువ్వలగూడెం గ్రామ సిపిఎం, డివైఎఫ్ఐ నాయకుల బృందం ఎంపిడివో కే.జమలారెడ్డికి వినతిపత్రం అందచేసారు. గ్రామంలో నిరుపేద లబ్దిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు మంజూర్ చేయాలని, గ్రామంలో పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలని, గ్రామంలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. పది రోజులలో గువ్వలగూడెం గ్రామంలో క్రీడా మైదానంను ఏర్పాటు చేస్తామని ఎంపిడివో వారికి హామీ ఇచ్చారు.

# పామాయిల్ వ్యర్థాలతో చెరువునీరు కలుషితం

**పశువులకు వ్యాధులు సోకేప్రమాదం**

**పట్టించుకోని ఫ్యాక్టరీ అధికారులు**

**దమ్మపేట రూరల్ ,అక్టోబర్ 10 ప్రభాతవార్త :**

అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో రోజుకో సంఘటన చోటుచేసుకుంటుంది. గత రెడు వారాల క్రితం ఆంధ్రా వాహనాలు, తెలంగాణ వాహనాలంటూ రైతులు చేసిన ఆందోళన మరువకముందే మరలా పామాయిల్ ఫ్యాక్టరీ వార్తలలోకి రావడం పలు చర్చలకు దారితీస్తుంది. అప్పారావుపేట రాళ్ళ చెరువులో పామాయిల్ ఫ్యాక్టరీనుండి వ్యర్థాలు చేరుతున్నాయని కొందరు గ్రామస్థులు సోమవారం విలేకరులను ఆశ్రయించారు. ఫ్యాక్టరీలో విడుదలవుతున్న వ్యర్థాలను ఫ్యాక్టరీ ఆవరణలోనే చిన్నపాటి చెరువులు త్రవ్వి వాటిలోకి మళ్ళీస్తుంటారు. వాటిని సరైన ప్రదేశంలో వాస్తవంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కానీ అవి అప్పారావుపేట చెరువుకు అతి సమీపంలో ఉండటం వలన ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాటిలో నిల్వ ఉన్న వ్యర్థాలు కాలువల ద్వార అప్పారావుపేట గ్రామానికి చెందిన రాళ్ళ చెరువులో కలిసి కలుషితం అవుతున్నాయి.దీని వలన ఆ చెరువులో ఉన్న చేపపిల్లలతో పాటుగా ,ప్రతి నిత్యం నీళ్ళకోసం వచ్చే పశువులకు వివిధ రకాల వ్యాధులు ప్రభలే అవకాశాలున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక ఫ్యాక్టరీలనుండి వెలువడే రసాయన మిళితమైన వ్యర్థాలు పంటపొలాలపై ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు. ఇలా ప్రతి సంవత్సరం వ్యర్థ పదార్థాలు నీటిలో కలుస్తూ కాలుష్య వాతావరణం సృష్టిస్తున్నప్పటికి సంబంధిత శాఖా అధికారులు ఏమాత్రం పట్టనట్లు వ్యవహరించడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మాత్రం ఒక ప్రక్క స్వచ్ఛసర్వేక్షణ్, స్వచ్ఛ జల్ వంటి కార్యక్రమాలను చేపడుతున్నప్పటికి స్వచ్ఛతపై మాత్రం అధికారులు మ్రొగ్గు చూపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.ఈ విషయమై పామాయిల్ ఫ్యాక్టరీ మేనేజర్ కళ్యాణ్ గౌడ్ ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులో లేరు. ఏది ఏమైనా ఫ్యాక్టరీ అధికారులు సంబంధిత విషయమై ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూసుకోవాలని, చెరువుల్లోకి వ్యర్థాలు రాకుండా తక్షణచర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.



చెరువులోకి చేరిన పామాయిల్ వ్యర్థాలు

**గ్రామస్థుల ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకుంటాం :ఇరిగేషన్ ఇఇ – కె.సురేష్‌కుమార్**

అప్పారావుపేట రాళ్ళ చెరువులో వ్యర్థాలు కలుస్తున్నాయని గ్రామస్థులనుండి ఎటువంటి ఫిర్యాదులు అందలేదని, ఎవరైనా బాధిత గ్రామస్థులు ఫిర్యాదులు చేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ శాఖ ఇఇ కె. సురేష్‌కుమార్ వివరణ ఇచ్చారు.

**ఇండస్ట్రియల్ వ్యర్థాలు ఏవైనా సరే త్రాగేనీటిలో కలిస్తే పశువులకు వ్యాధులు తప్పవు :పశువైద్యులు – మన్యం రమేష్ బాబు**



చెరువులలో సహజంగా గ్రామంలోని పశువులు తాగునీటి కో సం వెళతాయి. ఆటిలో ఎటు వంటి ఫ్యాక్టరీల నుండి వ్యర్థాలు వచ్చి చేరినా అక్కడి నీరు సహజ గుణం వీడిపోతుంది. వాటిలో రసాయన ప్రక్రియ జరిగి అక్కడ ఉన్న నీరంతా కలుషిత మవుతుంది. దాని వలన ఆ చెరువులో ఉన్న చేపలు లేదా, ఆ నీటిని త్రాగిన పశువులకు చర్మ, పొట్ట సంబంధ పరమైన వ్యాధులు సంక్రమించే అవకాశం ఉంటుంది. పొలాలకు ఆ నీటిని వాడినా క్రమేపి పంటలకు కూడా నష్టం కలిగే సూచనలు ఉంటాయి.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీ తారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నుల పండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## సమన్వయంతోనే అద్భుతమైన ప్రగతి

**– స్వచ్ఛ సర్వేక్షన్‌లో జాతీయ స్థాయిలో జిల్లాకు గొప్ప గౌరవం : కలెక్టర్**

**కొత్తగూడెం, అక్టోబర్ 10 – ప్రభాతవార్త:**



సమన్వయంతో అద్భుతమైన ప్రగతిని సాధిస్తున్నామని స్వచ్ఛసర్వేక్షన్‌లో జిల్లాకు వచ్చిన అవార్డుకు మన జిల్లాకు జాతీయ స్థాయిలో లభించిన గొప్ప గౌరవమని కలెక్టర్ అనుదీప్ అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో జాతీయ స్థాయిలో 5, దక్షిణాది రాష్ట్రాల్లో 3వ స్థాయిలో అవార్డు సాధించడం పట్ల సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులు అభినందన సభ నిర్వహించి కలెక్టర్‌ను శాలువాలు, బొకేలతో సన్మానించారు. గరగత ఏడాది దేశవ్యాప్తంగా ప్రకటించిన జాబితాలో మున్సిపాలిటీలు 300 స్థాయిలో ఉన్నాయని, ఈ ఏడాది ప్రకటించిన జాబితాలో పాల్వంచ 11, ఇల్లెందు 18, కొత్తగూడెం 25, మణుగూరు 53 స్థానాల్లో నిలిచినట్లు చెప్పారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తూచా తప్పక పాటిస్తూ ప్రజా ప్రతినిధులు, ప్రజలు, జిల్లా యంత్రాంగం సహకారంతో ముందుకు పోతున్నామని ఆయన వివరించారు. విపత్తులు వచ్చిన సందర్భంగా కష్టకాలంలో మొక్కవోని దీక్షతో పని చేస్తున్నామని, చేసిన పనులకు జాతీయస్థాయిలో గౌరవం లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈవో విద్యాలత, డీఆర్‌డీవో మధుసూధన్‌రాజు, డీపీవో రమాకాంత్, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఇంటర్మీడియట్ అధికారి సులోచనారాణి, డీఆర్‌వోఅశోక్ చక్రవర్తి, ఆర్డీవో స్వర్ణలత, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పీజీలో ప్రవేశాలకు ఆహ్వానం

**ఖమ్మం (విద్యావిభాగం), అక్టోబర్ 10, ప్రభాతవార్త**

ఖమ్మం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 15లోగా దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంకాం, ఎంఏ (తెలుగు) కోర్సుల్లో చేరవచ్చని తెలిపారు. సీపీజీఈటీ (సీపీ గెట్) 2022 అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేయించుకొని కౌన్సిలింగ్‌లో తమ కళాశాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.

## రెచ్చిపోయిన ఇసుక మాఫియా

**- కవరేజ్ కోసం వెళ్లిన విలేఖరిపై ట్రాక్టర్ క్కించిన వైనం**

**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 10 – ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రం సమీపంలోని లక్ష్మీదేవిపల్లి మండలంలో ఇసుక మాఫియా రెచిపోతోంది. అడ్డొస్తే ఎవరినైనా వదిలేది లేదనే రేంజ్‌లో దాడులకు దిగుతున్నారు. కవరేజ్ కోసం వెళ్లిన విలేఖరిపై ట్రాక్టర్ ఎక్కించిన సంఘటన జిల్లాలో కలకలం రేపుతోంది. ఇసుక దందా ఎలా ఉందంటే ఇసుక అక్రమ రవాణాను జరుగుతున్న సమాచారం అందుకొని వెళ్లిన రిపోర్టర్‌పై ట్రాక్టర్‌తో గుద్దేసి చంపేందుకు ప్రయత్నం చేశారు. ఈ ఘటనలో సూర్యా దినపత్రికలో పనిచేస్తున్న పాషా అనే విలేఖరికి తీవ్ర గాయాలు కాగా మెరుగైన చికిత్స కోసం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. విలేఖరిపై జరిగిన దాడిని జిల్లా ప్రజలు తీవ్రంగా ఖండించారు. వార్తా కవరేజ్ కోసం వెళ్తే దాడులకు పాల్పడతారా అంటూ ఇసుక అక్రమార్కులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## సెలవులు ముగింపుతో పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**-సంక్షేమ పథకాలు సాధ్యమైనంత తొందరగా అందే విధంగా అధికారులు కృషి చేయాలి**

**-ఐటీడీఏ ఇంచార్జ్ ఆర్‌సీఓ డేవిడ్ రాజ్**

**భద్రాచలం (ఐటిడిఏ) ప్రభాతవార్త:**

దసరా సెలవులు అయిపోయి విద్యార్థిని, విద్యార్థులు వారి పాఠశాలలకు చేరుకుంటుంనందున వాతావరణం మార్పు వల్ల విద్యార్థిని, విద్యార్థులు ఏమైనా అస్వస్థతకు గురి అయ్యే అవకాశం ఉన్నందున, సంబంధిత ఉపాధ్యాయులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అలాగే ఎవరైనా పిల్లలు పాఠశాలలకు రాకపోతే సంబంధిత ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపి వారి ఇండ్లకు వెళ్లి పిల్లలను తీసుకొని వచ్చేలా శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి(జనరల్) ఇన్చార్జి మరియు ఆర్‌సీఓ(గురుకులం) డేవిడ్ రాజ్ అన్నారు. ప్రాజెక్ట్ అధికారి గౌతమ్ పోట్రూ అధికారిక పనులపై వెళ్ళినందున, సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన లబ్దిదారులకు ఐటిడిఏ ద్వారా లభించే సంక్షేమ పథకాలు సాధ్యమైనంత తొందరగా అందే విధంగా అధికారులు కృషి చేయాలని ఆయన అన్నారు. ఎక్కువ శాతం గిరిజనులు పోడు భూముల సమస్య, ట్రైకర్ రుణాలు, వ్యవసాయానికి సంబంధించిన రుణాలు, వ్యక్తిగత, భూ సమస్యలు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుట కొరకు లభించే రుణాల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని, గిరిజన దర్బారులో సమర్పించిన అర్జీలను ప్రత్యేకమైన రిజిస్టర్‌లో నమోదు చేసి అర్హులైన దరఖాస్తుదారులకు రుణాలు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓ సురేష్ బాబు, ఐటీడీఏ మేనేజర్ ఆదినారాయణ, గురుకులం సెల్ ఏవో నరేందర్, ఐటీడీఏ విభాగంలోని వివిధ శాఖల సిబ్బంది నాగభూషణం, చలపతి రావు, దుర్గయ్య, ప్రభాకర్‌రావు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



## నాటిన ప్రతిమొక్కను సంరక్షిస్తాం -గ్రీన్‌భద్రాద్రి

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



నాటిన ప్రతి మొక్కలను సంరక్షిం చుకుంటామని గ్రీన్ భద్రాద్రి ట్రస్ట్ అధ్యక్షులు యేగి సూర్యనారాయణ అన్నా రు. సోమవారం రూ.25వేల విలువ గల ఐరన్ ట్రీగార్డులను దుర్గాస్వీట్స్ యజమాని బిర్రు సుధాకర్ అందజేశారు. ఈ సందర్భంగా సూర్య నారాయణ మాట్లాడుతూ .. 11 సంవత్సరాల నుండి వేలాది మొక్కలు నాటటమే కాక వాటిని రక్షణ కూడా బాధ్యతగా తీసుకుంటుందని, ప్రతి ఒక్కరు బిర్రు సుధాకర్ మాదిరిగా గ్రీన్‌భద్రాద్రికి సహకరించాలని, తమతమ ఇండ్ల ముందు లేదా షాపుల ముందు నాటిన మొక్కలు రక్షణ బాధ్యత తీసుకుని వచ్చిన భద్రాద్రికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రీన్‌భద్రాద్రి అధ్యక్షులు కామిశెట్టి కృష్ణార్జునరావు, ప్రధాన కార్యదర్శి చారు గుళ్ళ వెంకటనాగభూషణం, గౌరవాధ్యక్షులు గోళ్ళ భూపతిరావు, గాదె మాదవరెడ్డి, బెల్లంకొండ రాంబాబు, పరిమి సోమ శేఖర్, బండారు తిలక్, బిర్రు సరిత, సాకేత్, కార్తికేయ, శ్రీజ, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.